ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543 ఉదయం Telephone: 1343

20835
20835

చందారేట్లు

	పోస్టు ద్వారా	కొన్న ద్వారా
	రు. న. పై	రు. న. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

రిజిస్టర్డ్ పోస్టు.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రెసెస్ బ్లాకులు
అతి కన్న చౌక బ్లాకులు
సకాలంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి పో. బా. నెం. 334. విజయవాడ-2

సంపుటి 5 :: సంచిక 353 | విజయవాడ, జూన్ 26, 1965 శనివారం | 6 పేజీలు :: 8 పైసలు

బెన్ బెల్లాకు అనుకూలంగా ప్రస్తుత ప్రదర్శనలు నాందిమాత్రమే

అల్జీర్స్ మహాసభ జరిగితే కొత్త ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఇంకా ప్రబలం కావచ్చునట

దక్షిణ వియత్నాంలో అమెరికన్ ఉరితీత

వియత్‌కాంగ్ గెరిల్లాల చర్య

హాంగ్‌కాంగ్, జూన్ 25—

వియత్‌కాంగ్ తిరుగుబాటుదార్లు నిన్న హెరాల్డ్ జార్జి బెన్నెట్ అనే అమెరికన్ ఖైదీని ఉరితీసినట్టు "లిబరేషన్ ప్రెస్ ఏజెన్సీ" నేడు తెలియజేసింది.

సైగాన్‌లో గత మంగళవారంనాడు వియత్‌కాంగ్ అమలుజరిపిన బహిరంగంగా ఉరితీసివేయడం ప్రతీకార చర్యగా అమెరికన్ ఖైదీని ఉరితీసినట్టు ఆ వార్తాసంస్థ వివరించింది. ట్రాన్-హాన్-డాంగ్ అనే అమెరికన్ యువకుణ్ణి సైగాన్ ప్రభుత్వం దేశద్రోహ నేరం క్రింద ఉరితీయించింది.

దక్షిణ వియత్నాంలో "విముక్తి" ప్రాంతంలో ఆగస్టు జరిపినట్టు ఆ వార్తా సంస్థ ప్రకటించింది.

ఉరితీయబడ్డ యువకుడు దక్షిణ వియత్నాం సైగాన్ ప్రభుత్వానికి దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం అమెరికన్ ఉద్యోగిని. అతనిని గత డిసెంబర్ 29వ తేదీన ఒక పోరాటంలో గెరిల్లాలు స్వాధీనపరుచుకొనడం జరిగినదని ఆ ప్రకటనలో వివరించారు.

సైగాన్ సమీపంలో ప్రభుత్వ సేనలపై గెరిల్లాలదాడి

సైగాన్, జూన్ 25— సైగాన్‌కు తూర్పుగా 160 మైళ్ల దూరంలో వున్న బాన్‌మిథేట్ వద్ద ఒక ప్రభుత్వ పటాలంపై నిన్న రాత్రి కమ్యూనిస్టు వియత్‌కాంగ్ గెరిల్లాలు దాడిచేశారని ఈ పంచర్పంలో ఒక అమెరికన్ సైనిక పటాలాదారు మరణించాడని అమెరికా ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

వియత్‌కాంగ్ గెరిల్లాలు ఒక పౌర శకటాన్ని ఆటకాయించిన స్థలానికి ప్రభుత్వ సేనలు వెళుతుండగా వియత్‌కాంగ్ గెరిల్లాలపై దాడి జరిపినట్లు అమెరికా ప్రతినిధి చెప్పారు.

ఈ సంఘర్షణలో కనీసం ఎనిమిదిమంది ప్రభుత్వ సైనికులు గాయపడినారని కూడా ఆయన పెల్లడించాడు.

శ్రీ జి. ఎల్. నందా ఇంఫాల్ ఆగమనం

ఇంఫాల్, జూన్ 25— కేంద్ర హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందా నేటి ఉదయం 7.50 గంటలకు అగర్తాలా నుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు.

శ్రీ నందాతో పాటు కేంద్ర హోం శాఖ ఉపమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా కూడా వచ్చారు. వీరికి విమానాశ్రయంలో మణిపూర్ చీఫ్ కమిషనర్ అదాలేశ్వర ప్రసాద్, మేజర్ జనరల్ కపిల్‌సింగ్, ఉన్నతోద్యోగులు, కాంగ్రెస్ నాయకులు స్వాగతం చెప్పారు.

ఆయన ఇక్కడ వుండగా మణిపూర్‌లో శాంతి, భద్రతల పరిస్థితిని గురించి ముఖ్యమంత్రితోను తదితర మంత్రులతోను చర్చలు జరుపుతాడు.

నిన్న శ్రీ నందా అగర్తాలా వచ్చిన వెంటనే త్రిపుర చీఫ్ కమిషనర్‌ను, ముఖ్యమంత్రిని, ఇతర ఉద్యోగులను కలుసుకొని త్రిపుర రాష్ట్రంలో పరిహార్దు పరిస్థితికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించాడు.

కయిరో పత్రికా సంపాదకుని వెల్లడి

కయిరో, జూన్ 25—

అల్జీరియాలో ప్రస్తుతం జరుగుతున్న ప్రదర్శనలు ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల మహాసభ ప్రారంభమైన పక్షంలో మరింత ఉధృతంగా ప్రదర్శనలు జరగగలవనడానికి సూచన అని కయిరో అధికార పత్రిక అల్-అహ్రాం నేడు పేర్కొన్నది.

ఈ వారంలో అల్జీరియా పర్యటించివచ్చిన ఆ పత్రికా సంపాదకుడు మహమ్మద్ హెకాల్ వ్రాసిన వ్యాసంలో పైవిధంగా పేర్కొన్నారు.

పదవీచ్యుతుడైన బెన్‌బెల్లాను అల్జీరియాలో 70 శాతం ప్రజలు బలపరుస్తున్నారని తనకో కొత్త ప్రభుత్వాన్ని బలపరుస్తున్న ఒక దేశం రాయబారి చెప్పారని హెకాల్ పేర్కొన్నారు.

సైన్యంపై కర్నల్ బౌమెడియన్‌కు పూర్తి అజమాయిషీ కలదని చెబుతూ అయన ఇలా అన్నారు :

"అల్జీరియన్ సైన్యం టాంకులు, తుపాకులు 70 శాతం ప్రజల బాలాల కంటె బలమైనవని ఎవరూ చెప్పజాలరు.

"పెక్కుమంది అల్జీరియాలో మహాసభ ప్రారంభం కోసం ఓరిమిస్తున్నారు. కాని అలా కొన్నప్రకారం అది జరుగకుండా లేదా అన్న అనుమానం నాకు వుంది.

ప్రెసిడెంట్ బెన్‌బెల్లా ప్రాణానికి హాని విచ్చినప్పటికీ అయన పదవిలోనే వుండడం తమకు ప్రమాదకరమని అల్జీరియాలో అక్కడ తిరుగుబాటు జరిపినవారికి తెలుసునని అయన అన్నారు.

గత శనివారంనాడు జరిగిన బెన్‌బెల్లా అరెస్టును గురించి అయన సమగ్రంగా "అల్-అహ్రాం" పత్రికలో ఒక వ్యాసం వ్రాశారు.

హెకాల్ ఈ వారంలో అరబ్ రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ హకీమ్‌తో కలసి అల్జీరియా ప్రదర్శించి వచ్చారు.

అహమ్మద్ బెన్‌బెల్లాను కొత్త ప్రభుత్వం అధినేత కర్నల్ బౌమెడియన్, అల్జీరియా సైనిక విభాగం ప్రధానాధికారి తహర్ జిబ్రీ, మరి కొందరు ఉద్యోగులు అరెస్టు చేసినట్టు అల్జీర్స్‌లో వార్తలు వ్యాపించినవని అయన చెప్పారు.

బెన్‌బెల్లాను పట్టుకొన్నప్పుడు అయనను వెంటనే కాల్చివేయాలని అనుకొన్నారని హెకాల్ చెప్పారు. బెన్‌బెల్లాను అరెస్టు చేయడానికి వెళ్ళిన ఒక ఉద్యోగి తగ్గించుకొనడానికి యత్నించకండి అని హెచ్చరించినట్లు తెలుస్తుంది. దానికి బెన్‌బెల్లా ఇలా సమాధానం చెప్పారట :

"మీరు నన్ను చంపాలని అనిపిస్తే నేను మీముందే వున్నాను. నాకు పారిపోవాలన్న ఉద్దేశ్యం ఏమాత్రం లేదు. పారిపోయే అలవాటు నాకు లేదు."

బెన్‌బెల్లాను అయుతుగుతున్న ఉద్యోగులు వెళ్ళిపోయేముందు నన్నడు తహర్ బెన్‌బెల్లాతో ఇలా అన్నారు : "అహమ్మద్, నీవు మైనా యోధులు దేశ పరిపాలనా బాధ్యతలను స్వీకరించండి." బెన్‌బెల్లాను ఇది పరిగా అర్థం కాకపోవడంతో తిరిగి తాహర్ ఇలా చెప్పాడు: "అహమ్మద్ మీరు ఇప్పుడు రిపబ్లిక్ ప్రెసిడెంట్ కాదు. మీరు ఇక విశ్రాంతి తీసుకోవచ్చు."

కొత్త ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న కమాండర్ స్లిమ్ బెన్‌బెల్లాను అరెస్టు చేసిన వ్యక్తులలో ఒకరని తెలుస్తున్నది.

అల్జీరియాలో ప్రదర్శనలు : ప్రావ్దాలో ప్రచురణ

మాస్కో, జూన్ 25— పదవీచ్యుతుడైన అహమ్మద్ బెన్‌బెల్లాను అమలుకాలంగా అల్జీరియాలో ప్రదర్శనలు జరుగుతున్నవన్న వార్తలను సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక ప్రావ్దా నిన్న మొదటిసారిగా ప్రచురించింది.

అల్జీరియా సంఘటనలగురించి పత్రికలు రాలా స్పష్టంగా, ఎట్టి వ్యాఖ్యలు లేకుండా ప్రచురిస్తున్నాయి.

కొత్త ప్రభుత్వాన్ని రష్యా గుర్తించినదీ లేదీ ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు.

యుగోస్లావియా పత్రిక విమర్శ

సోవియెట్ యూనియన్ అల్జీరియా పురోగమనానికి ఈ తిరుగుబాటు అవరోధాన్ని కల్పించినదని యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక విమర్శించింది.

అల్జీరియా తిరుగుబాటును గురించి యుగోస్లావియాలో మొట్టమొదటిసారిగా వ్యాఖ్యానించింది ఈ పత్రికే.

అల్జీర్స్ సంఘటనలు

కయిరో, జూన్ 24— అల్జీర్స్ సంఘటనలను, ఆఫ్రో-ఆసియన్ మహాసభపై దాటి వ్రణవాన్ని గురించి ప్రధాని శ్రీ శాస్త్రి నేడు పార్లమెంటులో ప్రకటించారు.

లండన్ కామన్వెల్త్ ప్రధానుల సభ నుంచి ఇండియా తిరిగివెళుతూ దారిలో కొంతసేపు ఇక్కడ ఆగుతారు.

కరాచీ సమస్య :

ప్రధాని విల్సన్ ప్రతిపాదనలకు తుది మెరుగులు

లండన్, జూన్ 25— కరాచీ సమస్యపై ఇండియా పాకిస్తాన్ దేశాల మధ్య ఒప్పందం లండన్‌లో జరిగే మూడవతేదీ లేదట్టు దౌత్య వర్గాలవారు తెలియజేస్తున్నారు.

ప్రధాని శాస్త్రితోను, పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తోను, బ్రిటిష్ ప్రధాని విల్సన్ చేత వేరుగా చర్చలు జరిపినట్టు తెలియవచ్చింది. అయితే నిన్న రాత్రివరకు కరాచీ సమస్యపై అన్ని అంశాలలోను పరిష్కారం తుదరలేకుండా.

ఈ వివాదం పరిష్కారానికి విల్సన్ తన తుది ప్రతిపాదనలను సిద్ధంచేయగలరని తాము నమ్ముతున్నాము. అయితే ఈ ప్రతిపాదనలపై ప్రధాని శాస్త్రి ఢిల్లీ తిరిగిన పిదప నిర్ణయం గైకొనవలసి జరుగుతుంది.

జకర్తాలో ప్రదర్శనల పట్ల ఇండియా ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 25— ఇండోనేషియా దౌత్యోద్యోగిని నిన్న విదేశాంగ శాఖ కార్యాలయానికి పిలిపించి జకర్తాలో భారత దౌత్య కార్యాలయం నుంచు జరిగిన ప్రదర్శనల పట్ల భారత ప్రభుత్వం ఆందోళనను తెలియజేశారు.

రెండు వేల మందిని పైగా జకర్తా పౌరులు మొన్న భారత దౌత్య కార్యాలయంపై రాళ్లు రువ్వి, ఇండియా వ్యతిరేక నినాదాలు చేశారు.

మలేసియాను సందర్శించి వచ్చినతరువాత ఇండియా పైకి కొన్ని నిర్ణయాలు ప్రాతిపదికగా వున్నదని, ఈ పైకి ఇండోనేషియా పట్ల శత్రుత్వ పైకి కాదని ఇండోనేషియా దౌత్యోద్యోగి చెప్పారు.

అందువల్ల జకర్తాలో భారత దౌత్య కార్యాలయం ముందు ప్రదర్శనలు అవసరమైనవని అయనకు స్పష్టం చేశారు.

అమెరికా దౌత్య కార్యాలయంలో బాంబు ప్రేలుడు

వాషింగ్టన్, బ్రిటిష్ గయానా జూన్ 25— ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయ భవనం క్రింద అంతస్తులో నిన్న పైపుబాంబు ప్రేలి పలితంగా అందులోని కొన్ని గ్రంథాలయం పూర్తిగా ధ్వంసమైంది. భవనంలోని రెండవ, మూడవ అంతస్తులకూడా బాగా దెబ్బతిన్నవి.

ఈ బాంబును దౌర్జన్య వాదులు ప్రయోగించినట్లు తెలుస్తున్నది. ఈ ప్రేలుడువల్ల ముగ్గురు స్త్రీలు, ముగ్గురు నీగ్రోలు, ఇద్దరు శ్వేతజనులు గాయపడ్డారు.

మూడంతస్తుల భవనంలో సుమారు 70 శాతం నష్టం సమైనట్లు అమెరికా దౌత్య ప్రతినిధి శ్రీ థెల్మా కాడ్లనన్ తెలియజేశారు.

లండన్‌లో జయప్రదమైన నెహ్రూ స్మారక ప్రదర్శనం

రెండు వారాలలో 30 వేలమంది ప్రేక్షకులు

లండన్, జూన్ 25— లండన్‌లో ప్రస్తుతం జరుగుతున్న నెహ్రూ స్మారక ప్రదర్శనం రేపు ముగిసేవేళకు 30 వేల మందికి పైగా దాన్ని తిలకించినట్లు కానగలరని అందనా చేస్తున్నారు. ఇది గణనీయమైన సంఖ్య అని ఇండియన్ హైకమిషన్ అధికారులు హర్షం ప్రకటించారు.

"ఈ ప్రదర్శనాన్ని ఇంకా పొడిగించడానికి వీలులేకపోయినందుకు చింతిస్తున్నాము. ఎందుకంటే ప్రదర్శనం జరుగుతున్న రాయల్ ఫెస్టివల్ హాలును ఇనివరకే మరొక నెలరోజులు "బుక్" చేయడం జరిగింది. మొత్తంపై ఇది జయప్రదమైంది. కొందరు రెండవసారి తమ స్నేహితులతోనో రావడంకూడా జరుగుతున్నది.

జూన్ 11వ తేదీన ప్రదర్శన ప్రారంభమైనప్పటినుంచి రణి. ఎలిజబెత్ ప్రభువు లండన్ మహాసభకు వచ్చిన కామన్వెల్త్ ప్రధానులు. ఇంకా ఇలాగే ఎందరో ప్రముఖులువచ్చి చూసి వెళ్ళారు. కొందరు ప్రధానులు మూడేసి గంటలుకూడా చిత్రాలు చూస్తూ గడిపి వెళ్ళారు.

నెహ్రూ చిన్నప్పుడు విద్యాభ్యాసం చేసిన హారో స్కూలు, కేంబ్రిడ్జి యూనివర్సిటీల విద్యార్థులుకూడా చాలామంది ప్రదర్శనానికి హాజరయ్యారు.

"ప్రదర్శనం చాలా బాగుందని ప్రేక్షకులు ప్రశంసించారు. ముఖ్యంగా నెహ్రూ జైలుగది సమీపానవద్ద ఎక్కువసేపు ఆగి చూస్తున్నారు" అని ప్రదర్శనాధికారి తెలిపారు.

ఈ ప్రదర్శనం మొదట అమెరికాలో జరిగింది. ఇప్పుడిది లండన్‌నుంచి మరిగి అమెరికా వెడుతున్నది. (నా పె న్)

శాంతి సాధన సంఘానికి చైనాతిరస్కృతి

టోక్యో, జూన్ 25 — వియత్నాంపై కామన్వెల్తు సభ విడుదలచేసిన శాంతి సాధన సంఘాన్ని కలుసుకొనడానికి చైనా తిరస్కరించింది.

ఈ విషయాన్ని బ్రిటన్‌కు పెకింగ్ తెలియజేసినట్టు నేడు చైనా వార్తా సంస్థ ప్రకటించింది.

చైనా తన తిరస్కృతిని నేటి ఉదయం పెకింగ్‌లోని బ్రిటిషు దౌత్య కార్యాలయోద్యోగి శ్రీ కె. ఎం. పెర్‌ఫార్డుకు అందజేసింది.

సైగాన్‌నుంచి ఫ్రెంచి రాయబారి ఉపసంహరణ

పారిస్, జూన్ 25— సైగాన్‌లోని తన రాయబారిని, దౌత్య సిబ్బందిని ఫ్రెంచి ప్రభుత్వం 24 గంటలలో ఉపసంహరించుకొనవలసినట్టు పారిస్‌లో నిన్న రాత్రి అధికార వర్గాలవారు చెప్పారు.

ప్రాన్సుతో తన సంబంధాలను కాథల్స్ స్థాయికి తగ్గించుకొనాలన్న నిర్ణయాన్ని కొత్త వియత్నాం ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

సైగాన్ ఈ నిర్ణయం తీసుకొనడానికి పరిస్థితి కారణం ఏదీ కానవచ్చడంలేదని పారిస్ ఉద్యోగులు నిన్న చెప్పారు.

"వియత్నాంలో ఏ ఒక్క పక్షాన్ని మేము సమర్థించబోవడం లేదు"

అయూబ్‌ఖాన్‌తో రస్సెల్ సమావేశం

లండన్, జూన్ 25— ప్రఖ్యాత బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ గతరాత్రి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలుసుకున్నారు. ఈవారం ప్రారంభంలో అయన ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిని కూడా కలుసుకున్నారు.

ఈ సమావేశం వివరాలు తెలియజేయలేదు.

వియత్నాంలో ఎట్టి పరిణామాలు లేకుండా వెంటనే యుద్ధ విరమణ జరగాలని రస్సెల్ ఉద్యమాన్ని నడుపుతున్నారు.

దక్షిణ వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదపు దురాక్రమణను అయన ప్రతిఘటించారు. దీనిని ఉపసంహరించాలని కోరారు.

శాంతి పద్రతనను కాపాడడానికి కొద్ది సైన్యాలను ఉంచవచ్చునన్నారు.

ఆలీసబ్రీతో చౌ ఎన్-లై భేటీ

అల్జీరియా, జూన్ 25— చైనా ప్రధాని చౌ ఎన్-లై బి అల్జీరియన్ ప్రధాని ఆలీసబ్రీ నిన్నరాత్రి ఇక్కడ కలుసుకున్నారు. చౌఎన్-లై నిన్న కయిరోనుంచి ఇక్కడకు వచ్చారు. అయన రేపు అల్జీర్స్ వెళ్ళవలసి వుంది. కాని అక్కడ అస్థిర పరిస్థితి దృష్ట్యా తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

సమస్యతో సంబంధంగల రాజ్యాలకు కామన్వెల్తు శాంతి సంఘం స్పష్టీకరణ

లండన్, జూన్ 25—

వియత్నాం సంక్షోభంలో 21 దేశాల కామన్వెల్త్ మొత్తంగా ఏ పక్షాన్ని బలపరచడంలేదని స్పష్టం చేస్తూ వియత్నాంలో శాంతి సాధనకు ఏర్పడిన సంఘం నిన్న రష్యా, చైనా, అమెరికా, ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాంలకు సందేశాలు పంపినది.

నాలుగు రాజ్యాల శాంతిసాధన సంఘం బ్రిటన్, మన నైజీరియా, బ్రిటిష్ ఇన్ ఒక సంయుక్త ప్రకటనలో తాము వియత్నాం వివాదంలో సంబంధంగల రాజ్యాలన్నింటితోను ప్రత్యక్షంగా సంప్రదింపులు జరపగలుగుతామని పేర్కొన్నారు.

ఈ ప్రతిపాదనలు ఎర్పడిన తర్వాత తేదిన ప్రకటనలలో ఇది రెండవది. గత కొద్ది రోజులుగా ఈ శాంతి సాధన సంఘంపై ఏర్పడిన అపోహలను తొలగించే నిమిత్తంపై ప్రకటన చేశారు.

దక్షిణ వియత్నాం శాంతి స్థాపన సైగాన్ ప్రభుత్వం, విమోచన్‌కాంగ్ గెరిల్లాలమధ్య ఒప్పందం ప్రాతిపదికపై జరగడానికి వీలుగా శాంతి సాధన సంఘం సంప్రదింపులు జరపాలని మన ప్రెసిడెంట్ ఎన్.క్రుమా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసిన కొద్ది గంటలలోనే ఈ ప్రకటన వెలువడింది.

శాంతి సాధనసంఘం ఇంకా ఇలా పేర్కొన్నది : "కామన్వెల్తు మొత్తంగా వియత్నాం వివాదంలో ఏ పక్షాన్ని సమర్థించడంలేదు. వియత్నాం ప్రజలు శాంతియుతంగా జీవించడానికి తగిన పరిస్థితులను కల్పించాలన్న అంశంపై తప్ప మిగతా విషయాలలో వీటికి సమస్థి అభిప్రాయం లేదు."

మన ప్రెసిడెంట్ ఎన్.క్రుమా చేసిన ప్రకటన దక్షిణ వియత్నాం, అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలకు ఆమోదయోగ్యం కాకపోవచ్చు పరిశీలకులు భావిస్తున్నారు.

ఎన్.క్రుమా ప్రకటన వియత్నాం సంక్షోభంలో విభిన్న దృక్కోణాలను సమన్వయపరచడానికి కృషిచేసిందని బ్రిటిష్ వర్గాలవారు చెబుతున్నారు.

కామన్వెల్త్ కొత్త సెక్రటేరియట్

విధులపై ప్రధానుల సభలో చర్చ ప్రారంభం

లండన్, జూన్ 25— నిన్న సాయంత్రం జరిగిన కామన్వెల్తు ప్రధానుల సమావేశం కొత్త సెక్రటేరియట్ దాని ప్రధాన కార్యనిర్వాహక అస్సిస్టెంట్ సెక్రటరీ జనరల్ నియామకం గురించి చర్చించారు.

ఈ విషయమై ఇండియా ఒక తీర్మానం సమర్పించినట్లు తెలుసుకున్నారు. కామన్వెల్త్ సెక్రటేరియట్ నిర్వహించవలసిన విధులను గురించి దాని వార్షిక బడ్జెట్టును గురించి ఇండియా సంక్షిప్తంగా వివరించినట్లు తెలుస్తున్నది. దీని ప్రకారం బడ్జెట్టు 28 88 లక్షల రూపాయలకు మించరాదని ఇండియా సూచించినట్లు తెలుసుకున్నారు.

ఈ లోపుగా 21 దేశాలకు చెందిన ప్రతినిధులు రేపు ప్రధానుల సభ ముగింపు సమావేశంలో దీనికి సవరణ చేయనున్న తుది ప్రకటనను రూపొందించడంలో నిమగ్నులైనారు.

అంతకుముందు బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ సమావేశం. ఆర్థిక వ్యవహారాలు సంబంధించిన విషయంపై చర్చను ప్రారంభించారు.

భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి తీసుకొనబోయే నిర్ణయాలు అతనిపై ఆధారపడి వుంటాయని అతనికి సన్నిహితులు అభిప్రాయపడ్డారు.

ఆంధ్రలో పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం

ఆరు సంస్థలకు రు. 86 లక్షల వరకు హామీ: రాష్ట్ర ఆర్థిక సహాయసంస్థ ఛైర్మన్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 25—

రాష్ట్ర ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని ఆరు పారిశ్రామిక సంస్థలకు, రాష్ట్ర ఆర్థిక సహాయసంస్థ 86 లక్షల రూపాయల మేరకు హామీ ఇవ్వగలదని ఈ సంస్థ ఛైర్మన్ శ్రీ బిక్కిని వెంకటరత్నం నేడిక్కడ చెప్పారు

రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ తొమ్మిదవ వార్షిక సర్వసభ్య సమావేశంలో శ్రీ వెంకటరత్నం ప్రసంగిస్తూ, ఆర్థిక సహాయ సంస్థలు ఇచ్చే హామీలను గౌరవించే విధంగా షెడ్యూల్డు బ్యాంకులు తమ విధానాన్ని సవరించవలసిందిగా రిజర్వుబ్యాంకు అడేశించాలని విజ్ఞప్తి చేశారు

ప్రస్తుతం షెడ్యూల్డు బ్యాంకులు ఆర్థిక సహాయ సంస్థలతో సహకరించడం లేదనీ దీని పలితంగా ఆర్థిక సహాయ సంస్థ హామీలు పొందిన సంస్థ వారు అవేక చిక్కులకు లోనవుతున్నారని అయన పేర్కొన్నారు.

ప్రస్తుతమున్న ద్రవ్యమూలక పరిస్థితి కొంతగానైన సడలింపు లేదా బాధ్యతల రూపంలో ఆర్థిక సహాయ సంస్థలు ప్రజల నుంచి విడుదల సేకరించ తలపెట్టిన శ్రీ వెంకటరత్నం చెప్పారు.

ఈ డిపాజిట్లు, బాండ్లను సమీకరించుటలో విఫలమైనందువల్ల కారణంగా ప్రజలు పెట్టిందే పెట్టడానికి ముందుకు రావని అందుచేత ఆర్థిక సహాయసంస్థలు ఇచ్చే డిపాజిట్లు, బాండ్ల ద్వారా లభించే నిధులపై సమ్మతాయితీ మరికొన్ని రాయితీలు కలిగించాలని కోరారు.

రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థకు గత సంవత్సరంలో 18 లక్షల రూపాయల లాభం వచ్చినదని అయన తెలిపారు.

ప్రజలనుంచి బాండ్లు సేకరించడానికి తమ సంస్థ ప్రయత్నించవచ్చు, భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకునుంచి తమ సంస్థ 30 లక్షల రూపాయల ఋణాన్ని పొందివున్నదని శ్రీ వెంకటరత్నం చెప్పారు.

(1వ కాలం తరువాయి)

విజయవాడ వెళ్ళారు, అక్కడ అయన కొంతమంది రైల్వే అధికారులతోను, ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతున్న 50 మంది తోను ప్రమాద కారణాలను గురించి చర్చిస్తారు.

ఆరవల్లి రైలు ప్రమాదం భీమవరంలో దర్యాప్తు

భీమవరం, జూన్ 25— ఆరవల్లి వద్ద గత 18 వ తేదీన జరిగిన రైలు ప్రమాదం కారణాల దర్యాప్తును రైల్వే రక్షణ శాఖ ప్రత్యేక కమిషనర్ (బెంగుళూరు) శ్రీ అర్యభూషణ్ భీమవరంలో ముగించారు. ప్రజలనుంచి ఒక సాక్షిని, 22 మంది రైల్వే ఉద్యోగులను అయన విచారించారు. ఇక్కడ తమ దర్యాప్తు ముగించి, శ్రీ అర్యభూషణ్

(మిగతా 3వ కాలంలో)

లోకంతీరు

"హోటర్లలిస్టులో మనం కూడా పడ్డాం లేః ఇహ చూడుః....."

అల్జీర్స్ సభ వాయిదాకు ఆరు రాజ్యాల ప్రతిపాదన

అల్జీర్స్ జూన్ 25— ఆఫ్రో-ఆసియన్ శిఖరాగ్ర సభను ఈ సంవత్సరం చివరికో లేదా వచ్చే సంవత్సరానికో వాయిదా వేయాలని కనీసం ఆరు రాజ్యాల ప్రతిపాదించాలని నేడు నిర్ణయించినది.

ఇండియా, సింహళం, బిసిపై సిలోన్, జపాన్, థాయిలాండ్, మన దేశాలు ఆఫ్రో-ఆసియన్ శిఖరాగ్ర సభను వాయిదా వేయాలని ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు ఆయా ప్రతినిధి వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈదేశాల ప్రతినిధులు నిన్న చింతన సంఘర్షణలో కలుసుకొని, రేపు ఇక్కడ ప్రారంభం కానున్న విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈదిగువ ప్రతిపాదనలను చేయాలని నిర్ణయించినట్లు ఆయా ప్రతినిధి వర్గాలద్వారా తెలియవచ్చింది.

1. సహాసభను వచ్చే ఆగస్టుకు లేదా వచ్చే సంవత్సరం మార్చికి, అల్జీరియా ప్రభుత్వంతో సంప్రతించి వాయిదా వేయడం

2. ఈ వ్యవధి వచ్చిన సమయంలో పని చేయడానికి తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేయడం, తాత్కాలిక కమిటీ నిర్వహించే పనులను గురించి పై అంశాలు తెలియరాలేదు.

ఇండియా:

1. సహాసభను వచ్చే ఆగస్టుకు లేదా వచ్చే సంవత్సరం మార్చికి, అల్జీరియా ప్రభుత్వంతో సంప్రతించి వాయిదా వేయడం

2. ఈ వ్యవధి వచ్చిన సమయంలో పని చేయడానికి తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేయడం, తాత్కాలిక కమిటీ నిర్వహించే పనులను గురించి పై అంశాలు తెలియరాలేదు.

ఈ ప్రతిపాదనను సింహళం, మనాలా ప్రవేశపెట్టవచ్చు.

ఈ సంవత్సరంలోనే అల్జీర్స్ శిఖరాగ్ర సభ జరపడం సాధ్యపడదని వాయిదా వేయడం సరియైనదని ఇండోనేషియా విదేశాంగ మంత్రి ఇసిక్ జొమన్ అభిప్రాయం వెల్లడించారట. అంతర్జాతీయస్థాయిలో పెక్కు సమావేశాలు పొందడం ఇందుకు కారణమని అయన అన్నారు.

1965 జూన్ 26 శనివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ ద్వాదశి
ద్వాదశి: రా॥ 7.41
కృత్తిక: ఉ॥ 3.28
వర్జ్యం: సా॥ 4.10 నుంచి 5.40 వరకు

• • • •

1965 జూన్ 27 ఆదివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ త్రయోదశి
త్రయోదశి: సా॥ 5.01
రోహిణి: రా॥ 1.23
వర్జ్యం: సా॥ 6.06 నుంచి 7.34 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

అభిప్రాయ భేదాలు

రాష్ట్ర చతుర్థ ప్రణాళికపై ప్లానింగ్ కమిషన్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మధ్య అభిప్రాయభేదాలు రావడం సహజమే. అంత మాత్రాన అవి పూర్తిగా సమర్థనీయ మనడానికి వీలులేదు.

రాష్ట్రాలు తయారుచేసే చతుర్థప్రణాళిక ముసాయిదాలలో పెట్టుబడులు మూడవ ప్రణాళిక పెట్టుబడులకు రెట్టింపుకంటె మించివుండరాదని ప్లానింగ్ కమిషన్ మొదటనే సూచించింది. స్థూలంగా ఈ సూచనను దృష్టిలో పెట్టుకునే రాష్ట్ర ప్రభుత్వం చతుర్థ ప్రణాళిక ముసాయిదాను తయారు చేసింది. మూడవ ప్రణాళిక అంతమయ్యేనాటికి దాని పెట్టుబడి 345 కోట్లకు దేకవచ్చు. దీనికి సుమారు రెట్టింపు పెట్టుబడితో-700 కోట్లతో-రాష్ట్ర ప్రభుత్వం చతుర్థ ప్రణాళికను రూపొందించింది.

ఇది చాల పెద్దమొత్తమని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నట్టు కనబడుతున్నది. అయితే, రాష్ట్ర విస్తీర్ణాన్ని, జనాభాను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, దేశంలోని కొన్ని ఇతరప్రాంతాల అభివృద్ధితో పోల్చి చూసినప్పుడు ఆంధ్రప్రదేశ్ అత్యాశకు పోతున్నట్టు విమర్శించడానికి వీలులేదు; రాష్ట్ర పురోగతికి ఇది కనీసపు పెట్టుబడిగానే భావించాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయానికి తక్కువ కేటాయించినట్టు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతా అభిప్రాయ పడుతున్నారట. చతుర్థ ప్రణాళికలో ప్రత్యేకంగా వ్యవసాయరంగానికి మాత్రం 78 కోట్ల రూపాయలను కేటాయించినప్పటికి, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆయకట్టు అభివృద్ధి మొదలైన వాటితో కలిపి నూటికి 30 వంతులకు పైగానే కేటాయించింది. ఇదంతా వ్యవసాయాభివృద్ధి పథకాల క్రిందికే వస్తుంది. దీనికి నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద ఖర్చు కానున్న 48 కోట్ల రూపాయలను చేర్చితే చతుర్థప్రణాళికలో వ్యవసాయానికి అత్యధిక ప్రాముఖ్యమిచ్చినట్టు స్పష్టం కాగలదు.

విద్యాభివృద్ధి పథకాలపట్ల ఇప్పటి వరకు మన రాష్ట్రంలో కొంత అశ్రద్ధ జరిగింది. తృతీయ ప్రణాళికలో ఈ పథకాలకు 21 కోట్ల చిల్లర మాత్రమే ఖర్చు జరిగింది. దీర్ఘకాలిక దృష్టిగల దృష్ట్యా రాష్ట్రం అంగీకరించదగిన విద్యాపథకాలకు ఇంకా ఎక్కువ పెట్టుబడి అవసరం కనుక ఈ పద్దుకు 65 కోట్లను చతుర్థప్రణాళికలో కేటాయించారు. ఇందులో తప్పు పట్టవలసినదేమీలేదు. అయితే, శ్రీ మెహతా సూచించినట్టు టెక్నికల్ విద్యాభివృద్ధికి ఇప్పుడు కేటాయించిన 13 కోట్లను హెచ్చించడం సాధ్యమేమో పరిశీలించవచ్చు.

విద్యుచ్ఛక్తి పథకాలకు 200 కోట్లు కేటాయించడాన్ని కూడా ప్లానింగ్ కమిషన్ విమర్శిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇది బాగా సమర్థించడానికి వీలులేని విమర్శ. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడి పుండడానికొక ముఖ్యకారణం విద్యుచ్ఛక్తి కొరత. దీన్ని పరిష్కరించుకోనడానికి పాత స్కీములను విస్తరించడం, కొత్త పథకాలను చేపట్టడం అత్యవసరం. ఇందుకు కనీసం ఖర్చుపెట్టవలసిన మొత్తం 200 కోట్లుగా రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో కోత పెట్టవివ్వడం రాష్ట్రప్రగతికే దెబ్బ.

చతుర్థ ప్రణాళికకు రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా 140 కోట్ల రూపాయలవరకు అదనంగా వనరులు సమకూర్చుకోగలనని ఆశిస్తున్నది. ఇది మొత్తం పెట్టుబడిలో అయిదవ వంతుమాత్రమే కనుక ప్లానింగ్ కమిషన్ సహజంగానే అసంతృప్తి వెల్లడించింది. తృతీయ ప్రణాళికలో కంటె రెట్టింపు పెట్టుబడిని కోరుతున్నప్పుడు వనరులను కూడా రెట్టింపు సమకూర్చాలని అది రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నది. అంటే, సుమారు 200 కోట్ల రూపాయలను రాష్ట్రం తనకు తానుగా సమకూర్చుకోవాలని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నది. ఇంత మొత్తాన్ని ఏ విధంగా సేకరించడమనే విషయం రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసిన విషయం.

చతుర్థ ప్రణాళిక ముసాయిదా పెట్టుబడిలో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేర్చలేదు. అది కూడా చేర్చితే మరొక 75 కోట్ల రూపాయల మేరకు ఇతర అభివృద్ధి పథకాలలో కోత పెట్టవలసి వస్తుంది. ఇది అనాలోచనీయం. కనుక, దాన్ని ప్రణాళికేతర వ్యయంగానే పరిగణించి సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నది. కనీసం నాగార్జున సాగర్‌కు సంబంధించినంత వరకు, దేశానికి ఒక గూడగల ప్రయోజనాల దృష్ట్యా. దాన్ని జాతీయ పథకంగా పరిగణించడం అవసరం. భారీ వ్యయంతో నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతను కేంద్రం స్వీకరించాలనే సూత్రాన్ని కొన్నిటి విషయంలో అంగీకరించి, మరి కొన్నిటి విషయంలో విశాకరించడం సమంజసం కానేరదు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణలో ఎదురవుతున్న చిక్కుల దృష్ట్యా దాన్ని కేంద్రం స్వీకరించడమో, రాష్ట్రానికి పూర్తి సహాయం చేయడమో జరగాలి.

ఏమైనా, ప్లానింగ్ కమిషన్‌తో చర్చల ఫలితంగా రాష్ట్ర ప్రణాళికలో స్వల్పమైన నష్టు బాట్లు అవసరం కావచ్చు. పెద్ద మార్పులకు మాత్రం రాష్ట్రం అంగీకరించదగదు. గడచిన మూడు ప్రణాళికలలో రాష్ట్రాభివృద్ధి కృషిలో జరిగిన లోటు పాట్లను సరిదిద్దుకొనడానికి కొత్త ప్రణాళికతోనైనా ప్రయత్నం ప్రారంభం కావాలి.

సిగరెట్లు మానడానికి సులభపద్ధతి—బ్రిటిష్ పత్రిక సూచన

లండన్, జూన్ 25—సిగరెట్లను పూర్తిగా మానివేసే ముందు వాటిని తగ్గించదలచుకున్నవారు తమ కిష్టమైన రకం సిగరెట్లను ముందు మానివెయ్యాలి. పొద్దున వంటకం తరువాత, కాఫీగాని, మద్యంగాని సేవించేటప్పుడు సిగరెట్లు త్రాగాలనే కోరికను అణగుకోవాలి.

ఈ "ఇక్కిక్" వల్ల మూడు వారాల తరవాత సిగరెట్లను పూర్తిగా మానివేయడం సాధ్యపడుతుంది. ఒక లండన్ ఆస్పత్రిలో ఈ పద్ధతి నవయోగించి మూడింట రెండువంతుల మందిని సిగరెట్లు మాన్పించారని బ్రిటిష్ మెడికల్ జర్నల్ వ్రాసింది.

అయితే, ఆయా వ్యక్తులకు తారసిల్లేప్రేరణల ప్రోత్సాహంవల్ల, సిగరెట్ అస్వస్థజుట్ మెంట్ల మహత్యంవల్ల వారిలో చాలామంది మళ్ళీ సిగరెట్లు అలవాటు చేసుకున్నారని, చివరకు మూడింట ఒకవంతుమంది మాత్రం ఈ అలవాటును పోగొట్టుకోగలిగారని ఆ పత్రిక వ్రాసింది.

బ్రిటన్‌లో ఏటా 40 వేల నుంచి 50 వేలదాకా సిగరెట్లవల్ల వచ్చే ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో మరణిస్తున్నారనికూడా ఆ పత్రికలోని ఒక వ్యాసం హెచ్చరించింది.

ఇండియన్ డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయం

ఢాకాలో పోలీసుల బెదరింపు

కలకత్తా, జూన్ 25—ఢాకాలోనిభారతీయ డిప్యూటీ హైకమిషన్ ఉద్యోగులను పాకిస్తాన్ పోలీసులు బెదరిస్తున్న సీరను వల్చిన బెంగాల్ ప్రభుత్వం తీవ్ర మైనదిగా పరిగణిస్తున్నది.

ఇటీవల ఈ బెదరింపులు ఎక్కువైనట్టు, తరచుగా జరుగుతున్నాయని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవస్తున్నది.

ఈ పోలీసువారు కమిషన్ కార్యాలయాన్ని చుట్టుముట్టి కార్యాలయం చేరకుండా తాము వలహా ఇచ్చిన విధంగా పనిచేయమని, లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని చెప్పారు.

ఈ బెదరింపుల ఫలితంగా స్థానిక సిబ్బంది తమ ఉద్యోగాలను వదలుకుంటున్నారు. స్థానికంగా సిబ్బందిని నియమించడం అసాధ్యమవుతున్నది.

శ్రీ టి. బి. విఠలరావు మృతి

లోకసభ మాజీ సభ్యుడు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 25— లోకసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీగల కార్మికుల సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ టి. బి. విఠలరావు నేటి ఉదయం కొత్తగూడెంలో హృద్రోగం వల్ల మరణించారు.

శ్రీ విఠలరావు వయస్సు దాదాపు 50 సంవత్సరాలు. ఆయనకు భార్య, నల్గురు పిల్లలు వున్నారు.

శ్రీ విఠలరావు ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి; రైల్వే ప్రమాదాల దర్యాప్తు సంఘం సభ్యుడు.

బందరులో డి. ఎస్. పి. శ్రీ కె. ఎస్. రామారావుకు వీడ్కోలు

బందరు, జూన్ 25— బందరు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌గా వ్యవహరించి గుంటూరు బదిలీ అయిన శ్రీ కె. ఎస్. రామారావుకు కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ప్రాంగణంలో మొన్న వీడ్కోలు జరిగినది. సభకు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కాశీనాథుని నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. జిల్లాపోలీసు సంఘం అధ్యక్షుడు శ్రీ దామరాజు బ్రహ్మానందరావు అభ్యాగతులకు స్వాగతం చెప్పారు. శ్రీ కొనకళ్ళ గుణవతి సన్మానితులకు పూలమాలాలంకృతులు గావించారు. శ్రీయుతులు బూరగడ్డ నిరంజనరావు, వన్నాల వేణుగోపాలరావు, వడ్డి రంగారావు, నాయుడు నాగేశ్వరరావు, నాగిరెడ్డి సూర్యనారాయణరావు ప్రసంగించారు.

కలెక్టర్ సర్వశ్రీ అసిస్టెంట్ శ్రీ మీర్ ముస్తఫా అలీ, అగ్రికల్చర్ కలెక్టర్ అయిన శ్రీ కారణం అయినప్పటికీ వీడ్కోలు ఇచ్చారు. శ్రీ సింగిరి లక్ష్మీనరసింహారావు సద్యోగం చదివారు. శేషవిసర్జనం అనంతరం శ్రీ పి. వి. నారాయణరాజు వందన సమర్పణ గావించారు.

స్థానిక రోటరీక్లబ్ సభ్యులు శ్రీ వై. ఎస్. నారాయణ అధ్యక్షతన సమావేశమై శ్రీ కె. ఎస్. రామారావుకు వీడ్కోలు సన్మానం జరిపారు. శ్రీ కింగంశెట్టి శ్రీధరం, శ్రీ రామారావు రోటరీ సభ్యులుగా చేసిన సేవను కొనియాడారు. శ్రీ తురగా వెంకటరావు వందన సమర్పణ గావించారు.

కాకినాడ రోటరీ క్లబ్‌లో వై. వెంకటరమణ ప్రసంగం

కాకినాడ, జూన్ 25— ఇటీవల న్యూఢిల్లీ శ్రీ వెంకటేశ్వర కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. వెంకటరమణ రాకను పురస్కరించుకొని స్థానిక రోటరీ క్లబ్ శ్రీ కె. ఎస్. రాజు అధ్యక్షతన సమావేశమయింది. ప్రొఫెసర్ వెంకటరమణ ఇటీవలి తెలుగు సాహిత్య ధోరణులపై ప్రసంగిస్తూ తిరుపతిలో జరిగిన తెలుగు రచయితల మహాసభను క్లుప్తంగా సమీక్షించారు.

సాహిత్యంలో స్థాయి దిగజారి పోయినప్పటికీ సాంఘిక మార్పులనుబట్టి సాహిత్యంలోకూడా మార్పులు సంతరించుకున్నవని శ్రీ వెంకటరమణ అన్నారు. ఆంధ్ర పత్రిక ప్రిన్సిపాల్ శ్రీ వి. హెచ్. ఎస్. శర్మ సందన సమర్పణ చేశారు.

'సలమైనా' పక్షిజాతి వేటపై నిషేధం

హైదరాబాద్, జూన్ 25—అరుదైన పక్షులు జంతువుల రక్షణ చట్టం ప్రకారం "సలమైనా పక్షిని" రక్షితపక్షిగా ప్రకటించారు. ఈ పక్షిని విశాఖపట్టణం జిల్లా అంతటా నిషేధించారు. ఈ రకాలు పక్షులు పాడేవు, మార్గోలు ఏజెన్సీ ప్రాంతాలలోను, విశాఖపట్టణం జిల్లాలోని ఉత్తర డివిజన్లలోను కన్పిస్తాయి.

ఇంగ్లీషు పత్రికలు

—జాతీయోద్యమానికి అవి చేసిన దోహదం

1930 నాటి జాతీయోద్యమం రోజులు నాకు బాగా జ్ఞాపకం వున్నాయి. అప్పటికే నేను పత్రికా రచయితగా వుండేవాడ్ని. భారత జాతీయోద్యమం ప్రబలానికి అనాడు ఆంగ్లభాషా పత్రికలే పాదనాలు. అప్పుడు మన దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిషువారు ఆ పత్రికలను కడు జాగ్రత్తతో చదివేవారు. ప్రస్తుత శతాబ్దంలో హెచ్చుకాలం ఆంగ్లభాషా పత్రికలకే అధిక ప్రాబల్యం వుండడంతో, భారతీయుల హృదయాలపై వాటి ప్రభావం కూడా ఎక్కువగానే వుండడం సంభవించింది.

పత్రికలలోని సంపాదకీయాలను మన దేశంలో చదివినంత శ్రద్ధగా, ఓపికగా ఐరోపాఖండ దేశాలలోనే చదువుకొరు. అంతే కాదు మన దేశంలోని భాషాపత్రికల సంపాదకీయ రచయితలు కూడా అంత శ్రద్ధతోను ప్రత్యేక ప్రావీణ్యంతోను వాటిని వ్రాయడం కద్దు.

మన పాఠకుల అలవాట్లను గురించి పత్రికల విభాగవంతం పర్యవేక్షించినప్పుడు ప్రజల పత్రికలలోని సంపాదకీయాలను కడు జాగ్రత్తతో, శ్రద్ధతో చదువుకున్న విషయాన్ని గుర్తించింది. అందువల్లనే సంపాదకీయాలు వ్రాసేవారు కూడా ఎన్న పొరపాట్లయినా దొర్లకుండా తగిన జాగ్రత్త వహించేవారు. పొరపాటు వస్తే ముక్కు పట్టుకుంటారన్న భయమే దానికి కారణం.

ఈనాడు దేశంలో ఇంగ్లీషు, దిన, వార, పక్ష మాసపత్రికలు మొత్తం 177 వున్నాయి. వాటి మొత్తం పర్యుక్యులేషను 52 లక్షలు. దేశంలోని అన్నిభాషల పత్రికల మొత్తం పర్యుక్యులేషన్ 202 లక్షలు. గుజరాత్, రాజస్థాన్, హిమాచల ప్రదేశ్, మణిపూర్, ఇంఫాల్‌లు మినహాగా మిగిలిన అన్ని రాష్ట్రాలలోను ఆంగ్ల దినపత్రికలున్నాయి. ఈ పత్రికలన్నింటికి చెన్నపట్నం దగ్గినంత పడుకునేది వుంది. ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు నగరాలలో ఏ పత్రికలకు హెచ్చు పర్యుక్యులేషను వుండడమేగాక, స్థానికేతర పత్రికా సంస్థలు యూనిట్లుగా స్థాపితమైనవి. అడ్వర్టైజిమెంట్లవల్ల వాటికివచ్చే ఆదాయంకూడా బాగా ఎక్కువ.

అయితే, ఇంగ్లీషు భాషా పత్రికల శకం అంతరిస్తున్నది. ఇంగ్లీషు భాషా పత్రికలకు దేశంలోని ఇంగ్లీషు విద్యావంతులు వెన్నెముక వంటివారు. ఇంగ్లీషు లోదన భాషగా విద్యా సముపార్జన చేసినవారు లేక విశ్వవిద్యాలయాలలోనో, పాఠశాలలలోనో ఇంగ్లీషు భాషలో సన్నిహిత సంబంధం గలవారి ఈ శతాబ్దంలో హెచ్చుమందే కన్పిస్తారు. విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయ భాషలు బోధన భాషలుగా ప్రవేశపెట్టినందువల్ల, రాష్ట్ర ప్రభుత్వాల కార్యకలాపాలన్నీ ప్రాంతీయ భాషలలో కొనసాగినందువల్ల, హిందీ జాతీయభాషగా నిర్ణయపడినందువల్ల, ఇంగ్లీషు చదువుకున్నవారి సంఖ్య బాగా తగ్గిపోతుంది. ఇంగ్లీషు పత్రికల క్రమక్రమంగా అంతరించక తప్పదు. అయితే, వర్తక వ్యాపారాదిరీత్యా ఎక్కువ మంది విదేశీయులు వుండే పెద్ద నగరాలలో ఇంగ్లీషు భాషా పత్రికలకు స్థానం వుంటుంది. ఇంగ్లీషుభాష చదువుకున్నవారు కూడా కొద్ది మంది ఆ నగరాలలో ఎటూవుంటారు.

జాతీయోద్యమ ప్రచారానికి సాధనాలు

ఇంగ్లీషుభాషా పత్రికలు దేశానికి చేసిన సేవ ఏమిటని దేశంలో పత్రికలరంగం పురోభివృద్ధిని పరిశీలించిన ప్రతివారు అడగడం సహజం. ఆ పత్రికలు భారత జాతీయోద్యమ ప్రచార సాధనాలని ఇంతకు ముందు మనవిచేశాము.

ఆంగ్లభాషా పత్రికలకు మనోస్థైర్యస్థానం కల్పించిన ప్రముఖ పత్రికా రచయితలలో మోతీలాల్ ఘోష్, వి. శ. శాస్త్రి మన్, జి. సుబ్రహ్మణ్య అయ్యర్, కస్తూరి రంగ అయ్యంగార్, చింతామణి, యస్. బ్రెల్వీ, కె. పటాభిరామ్, కాశీనాథ్ వే. సురేంద్రనాథ్ బెనర్జీ, బిపిన్ చంద్రపాల్ జ్ఞాపకం రాక మానదు. జాతీయోద్యమ వాణిగానేగాక, పత్రికా వైభవంవల్ల ప్రజల శ్రద్ధాసక్తులను ఇంగ్లీషు పత్రికలు పెంపొందించాయి. మన దేశంలోని పత్రికలలో రాజకీయ సమస్యలకే హెచ్చు ప్రాధాన్యం వుండడానికి కారణం రాజకీయ వివరాలను కడు శ్రద్ధాసక్తులతో వర్ణించే అలవాట్లను పత్రికలే పాఠకులలో కలిగించడం. ప్లానింగ్ మంత్రులలో, రాష్ట్ర శాసన సభలలోని ప్రసంగాలే పత్రికలలో ఎక్కువ స్థానం ఆక్రమించడానికి కూడా అదే కారణం.

(మిగతా 3 వ పేజీలో)

రాజకీయ బాధితులకు కొత్త కష్టాలు

వారి సమస్యా పరిష్కారానికి జరుగుతున్న కృషి

రాజకీయయోధులు ఒకవారు స్వరాజ్యసిద్ధి అదర్శంగా ఉండుకొని ఎంతో ఉత్సాహం ఉద్రేకాలతో తమ సర్వస్వం పణంపెట్టి స్వాతంత్ర్య సమరాన్ని సాగించారు. విద్యావంతులు, వివేకవంతులు, కుటుంబవంపన్నులు, శ్రీమంతులు మొదలు సాధారణకోవకు చెందిన మధ్య తరగతి, నిరక్షరులు నిరక్షరులు కూడా ఆశీస్సుగా పాల్గొని తమ సర్వస్వాన్ని పోగొట్టుకొన్నారు. అనాడు పాలకవర్గానికి వంతపాడిన అధికారవర్గం, పెట్టుబడి వర్గం, ఉద్యోగస్తులు, ఈ సామాన్య ప్రజల త్యాగాలను తూలనాడారు. కాని, ఆ విశ్వాసత్యాగాలకు ఏదీ పరిహారాలేదు. మొక్కవోని పరిదేశభక్తి, మాతృదేశసేవా పరాయణత్వం అన్ని విమర్శలను అధిగమించినవి.

స్వరాజ్యం సిద్ధించింది. జాతీయ ప్రభుత్వం ఏర్పాటైనది. అధికారం కాంగ్రెసు కైవసమయింది. స్వాతంత్ర్యసమరాగ్నిలో సమిధలై అహుతైపోయిన సాధారణ కుటుంబాల వంగతి ఏమిటి?...అనేకులు తమ సర్వస్వాన్ని కోల్పోయారు. కారాగారాలు, లాఠీచార్జీలు అనుభవించారు. యుక్త వయస్సులో విద్యాలయాలకు స్వస్తిచెప్పి భవిష్యజ్జీవితాలు నాశనంచేసుకున్నారు. ఉద్యోగాలు పోగొట్టుకొన్నారు. నేడు వారి జీవితం భారమై పరిస్వాతంత్ర్య యోధుల్లో అధికారం అధ్యక్షం లభించిన ఒక భాగం మాత్రమే అన్ని విధాలా సంతృప్తికరంగా ఉన్నది.

అయితే, దురదృష్టవంతులైన, ఈ మిగిలిన సమరయోధులను గురించిన జిజ్ఞాస అధికారంలో ఉన్న సోదరులకు మరచిపోలేకుండా అది తప్పదు గదా! ఏ సైన్యనిహాలు సహాయంతో విజయాన్ని సాధించామో యుద్ధవిజయానంతరం ఆ సైన్య నిహాలు యోగక్షేమాలు ఏ జనరల్ ఆలోచించకుండా ఉంటాడు! అదే కాంగ్రెసు జిజ్ఞాస.

ఒక పుస్తకం నాడు గుంటూరులో శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ, కన్నెగంటి ప్రభృతులు రాజకీయయోధుల సమావేశం జరిపారు. అప్పుడు రెవిన్యూ మంత్రిగావున్న శ్రీ కళా వెంకట్రావు ప్రభుత్వం తరపున ఒక పథకం తయారుచేశారు. జైళ్ళకువెళ్ళినవారు, లాఠీదెబ్బలు తిన్నవారు, ఆస్తిపాస్తులు కోల్పోయినవారు, దేశసేవలో నిరంగా పనిచేసినవారు, కేంద్రానికి పునరావాసం కల్పించాలని శ్రీ వెంకట్రావు ఉద్దేశ్యం. ఇది ఒక్కరికి అయిదు ఎకరాల మాగాణి లేక పది ఎకరాల మెట్ట యివ్వాలని నిర్ణయించి, ప్రతిజిల్లా కొక కమిటీనిచేసి, జాబితాలు తయారు చేయడం ప్రారంభమైంది.

రాజాజీ అడ్డుపుల్ల

పలిగిపోయిన రాజకీయయోధుల జాబితాలు తమ ప్రభుత్వ విధానం ఎంతో సహాయకారి అయింది. అయితే, దీనితోబాటు బొంగరభాస్తులు, తప్పుడు సర్టిఫికెట్లకూడా వచ్చినవి. కరణాలు, మున్సబులు, ఉద్యోగస్థులు పందటో పడామియా అన్నారు. అందగొందితనం మొదలైనవి చెలరేగినవి. ప్రభుత్వయంత్రాంగాన్నే చీకాకు పరచినవి. ఎలాగో శ్రీ కళా వెంకటరావు, కల్లూరి చంద్రమౌళి గారలు రెవిన్యూ మంత్రులుగా ఉన్నప్పుడు కొన్నిచిక్కులు పరిష్కరించారు.

కాని శ్రీరాజగోపాలాచారి ముఖ్యమంత్రిగా వచ్చి, రాజకీయవాదులు శాశ్వతవాదులుగా వుండవలసిందే నన్నట్లు వీరికి భూములు యివ్వడం మంచిది కాదన్నారు.

కాలక్రమేణా రాజకీయయోధుల ఉత్సాహం సన్నగిలింది. అధికార వర్గాల అలసత్వానికి తోడుగా ప్రజల నిరాదరణ తోడైనది. ఈ సమస్యల దాని సమస్యలకు వదలికీయబడింది. ఇక మనం యీ విషయంలో హెచ్చరించడం అంత మంచి పనిగాదని అత్యాశి మానంగల వారంతా కిక్కురు మనకుండా వుండిపోయారు.

శ్రీ తిమ్మారెడ్డి చొరవ

ఈ పరిస్థితిలో శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైన అనంతరం ఈ సమస్యను తిరగ తోడడం జరిగింది. ఇంతకు ముందు వచ్చిన వారినేకలు చేసిన ప్రకటనల్లాంటివేఇవికూడా నని. ఈ విషయం ఇతరులు చేయవలసిన అవసరం లేదని అనుకున్నాము.

మార్చి 18, 19 తేదీలలో రాష్ట్ర జానపద సభ సమావేశాలు జరుగుతున్నప్పుడు రాష్ట్ర రాజకీయ యోధుల ప్రతినిధులను సంఘటనచేసి వారిని వరుసగా జరిపారు. మొదటినుంచి తమ నివేదనలో కృషి చేస్తున్న శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, కన్నెగంటి సూర్యనారాయణ, లక్ష్మీనారాయణ, కిలారి సుబ్బారావు, కన్నెగంటి రామయ్య, కారంచేడు విశ్వనాథం, వనువులేటి కృష్ణమూర్తి, గోకరాజు శ్రీ రామరాజు, రామచంద్రరాజు, ఈ సమస్యపై ప్రాయోపవేశంకూడా జరిపిన గాదిరాజు విశ్వనాథరాజు మొదలైన ప్రముఖులు పాల్గొన్నారు.

రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, రెవిన్యూశాఖ కార్యదర్శి శ్రీ రేవగుంటరావు, ఇతర ఉద్యోగులు. వచ్చి ముఖాముఖి చర్చలలో పాల్గొన్నారు. కృతజ్ఞతా చిహ్నాలు కల్పించి ప్రభుత్వం నిరాకరించిన వ్యక్తిగత కేసులుకూడా కొన్ని వ్యయంగా దిద్దేటివారు. శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన రెండు రోజుల వరకు పర్యవసానంగా ఈ క్రింది నిర్ణయాలు చేయబడినవి.

శ్రీ రామనాలు

జాతీయ స్వాతంత్ర్య సమరంలో కారాగార శిక్షలు అనుభవించిన ఏ స్వతంత్ర యోధునికూడా మినహాయించకుండా తూనికి కల్పించాలి. ఇందుకు సకాలంలో దరఖాస్తులు పెట్టకపోవడం, అవసరమైన సర్టిఫికెట్లు పొందకపోవడం, అవసరమైన దేశసేవకులు, అధికార ప్రాపకం దొరకక యింతవరకూ ప్రభుత్వ సహాయం పొందలేనివారి కొత్త జాబితాయందుచేసి శరణార్థిసహాయంచేయాలి.

గుంటూరు జిల్లాలో మొదట తయారుచేసిన జాబితాలోని రాజకీయ యోధులందరికి సహాయం లభ్యమయేటట్లు చూడడం, కొత్త జాబితా, పాత జాబితా అనే తికమకలు ఏ జిల్లాలో లేకుండా చేయాలి. రాజకీయ యోధులకు లోగడ యివ్వబడిన కృష్ణాజిల్లాలోని కొల్లేరు, గుంటూరు జిల్లాలోని పరదయాములను యిటువంటి తూనికల ఏ జిల్లాలో యిచ్చినా వాటిని రద్దుపరచి మరొకచోట యివ్వాలి.

పైతీర్మానాలలోని న్యాయాన్ని గుర్తించి, శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఈ సమస్యను పునఃపరిశీలన చేస్తానని. తాను వ్యయం

(మిగతా 3 వ పేజీలో)



అమెరికన్ వ్యోమగామి జేమ్స్ మెకడివిట్, అతని కుటుంబ సభ్యులు

"నా భర్త అంతరిక్ష యాత్ర"

—అమెరికన్ వ్యోమగామి మెకిడెవిట్ సతీమణి వివరణ

శ్రీమతి పాట్ మెక్‌డెవిట్

జిమ్ (జేమ్స్ మెకడివిట్) వ్యోమ యాత్ర చేస్తున్నప్పుడు నాలో కలిగిన భావాలను లేఖగా వ్రాద్దామనుకొన్నాను. జిమ్, ఎడ్ వైట్ (ఎడ్వర్డ్ వైట్) భూ ప్రదక్షిణలు ముగించుకొని తిరిగి రావడానికి రెడోరాకెట్లు ప్రేలడం ప్రారంభిస్తగానే నేనీ లేఖ మొదలుపెట్టాను.

నేను వ్రాసే ఈలేఖను ముఖ్యవైద్యాధికారి డాక్టర్ చార్లెస్‌బెర్రీ, నాతర్క నౌకలో ప్రవేశించగానే వ్యయంగా అందజేస్తాడా అని ఒక్క క్షణం ఆలోచించాను

త్వరత్వరగా జాబు గీకేశాను. అంతకేగంగానే నేనెప్పుడూ జాబు వ్రాసి ఎరగను. నేలమీద కూర్చునే పైపు చేశాను. అయితే పైపు చేస్తున్నానేకాని నా మనస్సు అంతా జెమినీ వ్యోమ నౌకలో వాతావరణంలో ప్రవేశించడానికి సంబంధించిన ప్రతిమాటను వినాలని తహతహలాడుతూనే వున్నది.

ఆ జాబులో ఏమి వ్రాశానో కూడా ఇప్పుడు చెప్పలేను. నిన్ను చూచి మేమందరం గర్వపడుతున్నామని వ్రాసినట్టు జ్ఞాపకం. ఎంత అద్భుతమైన యాత్ర!

రాకెట్ పైకి లేచేటప్పుడు నాకమతిమరుగు మదతలు పడ్డమాట నిజం. అయితే, నేను భయపడలేదు. ప్రతిమాట వినాలని అనేకవడాను. మొదట ప్రదక్షిణ బాగా జరిగిందని జిమ్ చెప్పేమాటలు వినాలని చాలా తాపత్రయపడ్డాను.

రాకెట్ లేవడం చూడాలని, వ్యోమనందారాన్ని చూడాలని, తిరిగి భూమికి రావడాన్ని చూడాలని చేసినమనుకొన్నాను. చెప్పినట్టుపోవివ్వ కూడదని నా కోరిక. ఇది జీవితంలో ఎప్పుడో ఒకసారి వచ్చే అవకాశం. ఇప్పుడు జరిగే ప్రతి విషయాన్ని ఎల్లకాలం గుర్తుంచుకోవాలని నా పుట్టిళ్ళం.

నాల్గవ జెమినీ వ్యోమ నౌక ప్రయోగం నేను ఇంతకు ముందు చూసిన వాటిలో అద్భుతమైనదిగా అనిపించింది. అంతకు మించిన మరొక విశేషం. అంతలో పుట్టిన నా తర్కం. మేమందరం ఉదయానే లేచాము. మా తండ్రి జార్జి ఎ. బెక్ (క్లియం లేక్‌లో సెయింట్ పాట్రిక్ కేథలిక్ చర్చి పాస్టరు) ఉదయం 5.30 గంటలకు మా ఆయన కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఆ ప్రార్థనలో మేమందరం పాల్గొన్నాము.

నేను ప్రత్యేకం ఏ వరమూ కోరుకోలేదు. మన విశ్వాసం నా కెప్పుడూ ఉన్నది. భగవంతుని ఎల్ల నా విశ్వాసం అచంచలమైనది. బోర్డు, ఈ యాత్రను గురించి — జిమ్‌తో నాకు పరిచయం అయినప్పటిమంచి ఆయన జెట్ పైలట్‌గానే వుండున్నాడు కనుక. ఇంతకు ముందు ఆయన విమానం పడపడానికి వెళ్ళినప్పుడల్లా క్షేమంగా తిరిగి రావాలనే భగవంతుణ్ణి ఎలా ప్రార్థించేదాన్నో ఇప్పుడూ అలాగే చేయుచున్నాను. ఈ యాత్ర జరిగినన్నాళ్ళు ప్రతి ఉదయమూ నేను చర్చికి వెళ్ళి ప్రార్థనలలో పాల్గొన్నాను.

మా పెంపుడుకుక్కకు ఎప్పుడూ తీరిక ఉండదు. క్లైన్, గ్రిసమ్, లోగన్ యాత్రా కేంద్రం నుంచి రెండుసార్లు పెలిఫోను చేసి పరామర్శించారు. క్లీవ్‌లాండ్ నుంచి నాన్న, అమ్మ కూడా ఫోను చేశారు.

లిఫ్ట్ ఆఫ్ అయిదు నిమిషాలు అయిదు యుగాలనిపించిందని నాన్న చెప్పారు. ఆ మాట నాకు కలిగింది.

జిమ్ బందువులు కూడా కాక్పిట్ (

భారత రాజ్యాంగంలో కశ్మీర్ భవితవ్యం

విలీనీకరణను ఏ పార్టీ ప్రశ్నించినా సహించబోమని శ్రీ తారిఖ్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 25—

భారతదేశంతో కాశ్మీర్ విలీనాన్ని సవాలుచేసే ఏ పార్టీనయినా తాము సహించబోమని కాశ్మీర్ సమాచార శాఖ మంత్రి శ్రీ ఎ. ఎం. తారిఖ్ నే డిక్కడ తెలియజేశారు.

కాశ్మీర్‌కు సంబంధించినంతవరకు తాను ఒకవ్యాయం స్థిరమయిన నిర్ణయాన్ని తీసుకున్నామని ప్రెస్‌క్లబ్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన తెలియజేశారు.

భారత రాజ్యాంగంతో కాశ్మీర్ భవిష్యత్తు ముడివేసుకుంది. దీనిని ఎవరు మార్చలేరని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని అనేక పర్యాయాలు మేము స్పష్టంగా విడమరచి చెప్పడం జరిగింది. అందువల్ల తమసమస్యను ఐక్యరాజ్యసమితిలో గాని, తదితరచోటగాని నిర్ణయించే అవకాశమే లేదని ఆయన ప్రకటించారు.

ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ సమస్యకు ప్రాణం పోసి బతికిస్తున్నది భారతదేశం. అనాటి జాతీయ మహాసభవారు ఒక సమస్యయం గాకుండా సదిసమస్యా అయిన కాశ్మీర్ సమస్య పరిష్కారం అయిందని, ఐక్యరాజ్యసమితి మంచి ఈ సమస్యను ఉపక్రమించుకోవాలని కోరటం తీర్మానాలు చేశారు.

కాశ్మీర్ లోయలోని పాకిస్తాన్ అనుకూల వర్గాల క్రమక్రమంగా సన్నగిల్లుతున్నాయని శ్రీ తారిఖ్ చెప్పారు.

ప్లెబిసైట్ ఫ్రంట్, షేక్ అబ్దుల్లా తాము కోరుతున్న విషయంలో స్పష్టంగా ఉన్నట్లు గోచరించరని మంత్రి శ్రీ తారిఖ్ ఒకప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఉండాలన్నదని నేడు షేక్ అబ్దుల్లా వాదనం అయితే ఈ నాడు అతనికి గల కొద్ది మంది అనుయాయులు కూడా అతనితో ఉండరని స్వతంత్ర కాశ్మీర్ విధానం కేవలం మనుగుడుతుందని, సాధారణ కాశ్మీరీకి కూడా నచ్చదని శ్రీ తారిఖ్ వివరించారు. ఎందువల్లనంటే ఇది ఆర్థిక సమస్య, వాణిజ్య సమస్యలో కరాచీతోగా కాశ్మీర్‌కు ఢిల్లీతో, భారతదేశంలోని ఇతర పట్టణాలతో సంబంధం ఉన్నది. కరాచీ, పెషావర్, లాహోర్‌లతో సంబంధం లేదు. ఈ సంబంధం కొనసాగవలసి వచ్చినా,

అమెరికన్ ప్రభుత్వం ఆయుధాలను సరఫరాపై ప్రశ్నించగా పాకిస్తాన్‌తో కాశ్మీర్‌ను కలపనేయాలన్నదే వారి విధానమని శ్రీ తారిఖ్ చెప్పారు.

భారత, చైనాలకు సంబంధించిన వివాదాలు శాంతియుతంగా చైనా, పాకిస్తాన్‌ల చెలిమి చేస్తున్నాయని, ఇవి కాశ్మీరు సమస్యకు అమెరికా అనుకూలంగా అయిన వివరించారు తూర్పు ప్రాంతంలో పాకిస్తాన్ తమకు మిత్రరాజ్యంగా ఉంటుందని వారు భావిస్తున్నారు.

వాస్తవంగా పాకిస్తానీయులు కాని రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛనాన్ని కలిగించడానికి మాకు ప్రభుత్వం ఏమీ చేస్తున్నదని కాశ్మీర్ మంత్రి చెప్పారు.

గత 17 సంవత్సరాలుగా కాశ్మీర్ పౌరులకు రాజకీయ స్వేచ్ఛనాన్ని అందజేయడానికి ఎవ్వరు ప్రయత్నించలేదని ఆయన అన్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ వారిని షేక్ అబ్దుల్లా, ఆక్షి గలాం మహమ్మద్‌లు అనుచరులను ఎన్నికలలో పోటీ చేయడానికి ప్రభుత్వం అవకాశం కలగజేస్తుంనన్నారు.

ఈ పార్టీల విషయంలో కాశ్మీరీయులు అవరించే విధానం పట్ల ప్రభుత్వానికి విశ్వాసం కలదన్నారు. త్వరలో జరగనున్న ముసిసి పాలిటి ఎన్నికలలో కూడా ఈ పార్టీలను పోటీ చేయడానికి అనుమతిస్తామని ఆయన చెప్పారు.

శ్రీనగర్‌లోని మసీదులలోమాత్రమే షేక్ అబ్దుల్లా అతని అనుచరులు ఎక్కువమంది ప్రజలను ఆకర్షించ గలిగారన్నారు. కాశ్మీర్ లోయలోని ఏ పట్టణంలోనైనా, పల్లెలోనైనా ఒక్క వక్తలో వీరు ప్రసంగించారా అని అయన ప్రశ్నించారు. అలాంటి సాహసం షేక్ అబ్దుల్లా చేయలేదు. దానికి కారణం ఒక్కడు కూడా హాజరుకారని ఆయనకు తెలుసునని శ్రీ తారిఖ్ చెప్పారు.

గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం కాశ్మీర్ యాత్రికుల సంఖ్య పెరిగిందని తెలియజేశారు.

ఈ సంవత్సరం ఇంతవరకు 28 వేల మంది యాత్రికులు కాశ్మీర్ వచ్చారు. ఇంతలో ఎక్కువమందివేల మంది విదేశీయులు. గత సంవత్సరం యాత్రికుల సంఖ్య 21 వేలు. విదేశీ యాత్రికులలో అధిక సంఖ్యాకులు అమెరికన్లు. ఇవి అన్నీ కూడా కాశ్మీరులో ప్రశాంత వాతావరణం నెలకొన్నదని సూచిస్తాయన్నారు వీరిలో ఏ ఒక్కరు కూడా ప్రస్తుత పరిస్థితులకు వ్యతిరేకం చెప్పడం జరిగిందా అని అయన ప్రశ్నించారు.

ఇక్కడ జరుగుతున్న టూరిస్టు అభివృద్ధి మండలివారి సమావేశాలకు అయన హాజరవుతున్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తల విర్భందం

దోడా సభలో దౌర్జన్యం జరిపిన ఫలితంగా

జమ్మూ, జూన్ 25—ప్రజలపై దౌర్జన్యం జరుపుతూ కాంతికి భంగకరంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణపై ప్లెబిసైట్ ఫ్రంట్‌కు చెందిన 26 గురు వ్యక్తులను దోడా మజిస్ట్రేట్ అరెస్టు చేశారు. వీరిలో 11 మందిని భారత రక్షణ నిబంధనల క్రింద నిర్బంధించారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌కు చెందిన వీరు దోడాలో కాంగ్రెసువారు ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ వారిమీద, ప్రజలమీద రాళ్ళు విసిరారని, పోలీస్ అధికారులు పరిస్థితిని వెంటనే అదుపులోకి తెచ్చారని ఒక అధికార విడుదల ప్రకటించింది.

జిల్లాలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది.

(4 వ కాలం తరువాయి)

దంలో బ్రాంక్లర్ పరిశ్రమలకి ఇబ్బంది జరగకుండా ఈ ఉత్తర్వులు చేశారు

అయా జిల్లాలకు డీసెల్ అయిల్ సరఫరాను క్రమబద్ధంచేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని కూడా జిల్లా అధికారులను రాష్ట్ర ప్రభుత్వం కోరింది. గత కొద్దిరోజులుగా డీసెల్ అయిల్ కొరతవల్ల ఇబ్బంది కలిగిన ప్రస్తుతం కొంతవరకు పరిస్థితి మెరుగయిందని రాష్ట్ర ప్రభుత్వవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఆహార పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, జూన్ 25— పశ్చిమ గోదావరి జిల్లాలో వాడకం దాడులకు అవకాశమైన విడుదలచేసిన బియ్యం ధర యదా ప్రకారంగా అధికంగానే వున్నది.

ప్రైవేటుమంచి అక్కడక్కడ బియ్యాన్ని, ఉప్పుడు బియ్యాన్ని అధికంగా ఎగుమతి చేయడంవల్ల ఈ జిల్లా అక్కడక్కడ కొరతను ఎదుర్కొవలసివచ్చింది. కాని అధికధరలకు సరుకు పరిమితంగా దొరుకుతున్నది.

అధికారులు విడుదలలోనున్న సన్నకృష్ణ కాటుకలు, అక్కడక్కడ బియ్యాన్ని కొంతవరకు లభించేలాగు చేస్తున్నప్పటికీ, రిటైల్ వర్తకులు కృష్ణాజిల్లానుంచి బియ్యం తెప్పిస్తూనే వున్నారు.

అక్కడక్కడ. పన్న కృష్ణ కాటుకలు మాత్రమే తినడానికి అలవాటుపడ్డ ప్రజలు ఇప్పుడు తమ అలవాటును మార్చుకొనవలసి వచ్చింది. వీరిప్పుడు అక్కడక్కడ బోలిన గరిక వన్నులు, వంక వన్నం బియ్యాన్ని వాడుతున్నారు. కొందరు పేర్వేడుబోట్లు, పేర్వేడు పేరతో బియ్యం, పందదార, మైదా వగైరాలను సంపాదించి వాటిని హోటల్ యజమానులకు అధిక ధరలకు అమ్ముతున్నారని తెలుస్తున్నది.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో సేకరించిన పదివే లటన్నుల ఉప్పుడు బియ్యాన్ని కాకినాడనుంచి కేరళకు పడవల ద్వారా సంపాలని ప్రభుత్వం యత్నించినప్పటికీ, కాలువలో తగినంత నీరులేక పోవడంవల్ల ఇంతవరకు ఇది సాధ్యంకాలేదు.

అస్సాం మంత్రితో శ్రీ నందా చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 25— అస్సాం, మణిపూర్, త్రిపురా పర్యటన సందర్భంలో కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా అస్సాం పరిశ్రమల శాఖమంత్రి శ్రీ కె. ఏ. త్రిపాఠితో చర్చలు జరిపారు.

వారు తమ చర్చలలో ఇతర విషయాలతో పాటు అస్సాం పరిహద్దు సమస్యలను కూడా చర్చించారని తెలుస్తున్నది.

అస్సాం, రెండు కేంద్ర పాలితప్రాంతాల ముఖ్యమంత్రులతో పరిహద్దుల రక్షణ, పౌర రక్షణ ఏర్పాట్లకు సంబంధించిన విషయాలను హోంశాఖ మంత్రి చర్చిస్తారు.

అస్సాంకుగల పాకిస్తానీయుల సమస్య మణిపూర్‌కుగల నాగుల సమస్య చర్చలలో ప్రాధాన్యం వహిస్తాయి.

కేంద్రంతో సమన్వయం కలిగిఉండే విధంగా రక్షణ దళాలను ఏర్పాటుచేసే విషయం ముఖ్యమంత్రులతో శ్రీ నందా చర్చిస్తారు.

ఈ పర్యటనానంతరం తూర్పు, పడమటి సరిహద్దుల రక్షణకు రెండు పోలీసు దళాలు ఉంటాయి. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పర్యవేక్షణలో ఒక్కొకటి ఉంటాయి.

అగర్తలాకు శ్రీ నందా విన్న బయలుదేరి వెళ్ళారు. మణిపూర్, గౌహతిలలో పర్యటించి 26 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా, హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్‌లు పర్యటనలో తమవెంట ఉంటారు.

శ్రీ నందా అగర్తలా రాక

అగర్తలా, జూన్ 25— కేంద్ర హోంమంత్రి శ్రీ జి.ఎల్. నందా తూర్పు రంగంలో పరిహద్దు పరిస్థితిని పరిశీలించే నిమిత్తం నిన్న ఇక్కడకు వచ్చారు.

యు.పి.లో పులుల రక్షణకు చర్యలు

లక్నో, జూన్ 25 — ఉత్తర ప్రదేశ్‌లో పెద్ద పులుల సంతతి నశించిపోకుండా శాస్త్రాధారితంగాను రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకొంటున్నది. పులులవేటకు పర్మిట్లను పూర్వం కంటె తగ్గించి ఇవ్వడానికి తాము నిశ్చయించినట్లు రాష్ట్ర అటవీ శాఖమంత్రి శ్రీ శరత్ సింగ్ తెలియజేశారు.

గడచిన నవంబర్—మే నెలల మధ్య వేట సీజనులో భారతీయ, విదేశీయ వేటగాళ్ళకు 67 పర్మిట్లను మాత్రమే ఇచ్చారు. 48 పులులు వధించబడ్డాయి. అంతకుముందు సీజన్లలో మారుతు పైగా పర్మిట్లు ఇవ్వగా 80 నుంచి 85 వరకు పులులు వధించబడ్డాయి.

వ్యవసాయ కార్యక్రమాలకు డీసెల్ ఆయిల్ సరఫరా

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు

లక్నో, జూన్ 25—డీసెల్ ఆయిల్ సరఫరా విషయంలో వ్యవసాయ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని జిల్లాల అధికారులకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పొలాలకు నున్న

(మిగతా 2 వ కాలంలో)

వీసాల మంజూరులో పాక్ నిర్లక్ష్యం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిరసన

కలకత్తా, జూన్ 25— పాకిస్తాన్‌లోని భారతీయ లంకలను సందర్శించడానికి భారతీయ పౌరులకు, అధికారులకు ఇంతవరకు వీసాలు మంజూరు చేయనందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి మరొక నిరసన పత్రాన్ని అందజేసింది.

గతంలో పాకారో పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ ప్రధాన కార్యదర్శులు ఒక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందాన్నుసరించి ఒక దేశాన్ని మరొక దేశం కోరినప్పుడు వీసాలు మంజూరు చేయాలి.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దర్యాగ్రామం సందర్శించడానికి రెండు బృందాల వారికి వీసాలు మంజూరు చేసింది. దర్యాగ్రామ్‌లోని పాకిస్తాన్ ప్రజలకుకూడా మంజూరు చేసింది.

పాకిస్తాన్‌లోగల భారతీయ లంకలలోని పౌరులకు వీసాల కోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దరఖాస్తు చేసినప్పటికీ పాకిస్తాన్ నుంచి ఎట్టి జవాబు రాలేదు.

ఎలిజబెత్ రాణితో ప్రధాని శాస్త్రి సమావేశం

లండన్, జూన్ 25—భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మొన్న ఇక్కడ ఎలిజబెత్ రాణిని కలుసుకున్నారు.

నైజీరియా ప్రధాని సర్ అబూబకర్ తఫావాబలేవా, టాంజానియా ప్రెసిడెంట్ జూలియస్ నైరెరేలుకూడా ఎలిజబెత్ రాణిని కలుసుకొన్నారు.

ఖాదీ సంస్థ సిబ్బంది వేతనాల పెంపుదల

ప్రభుత్వ ఆమోదానికి ప్రతిపాదనలు పంపినట్లు శ్రీ భగవంతరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 25—

ఖాదీబోర్డు, తమ అధీనంలో పనిచేస్తున్న సిబ్బంది జీతాలు ప్రభుత్వోద్యోగులతో సరిసమానంగా ఉండేవిధంగా పెంపుదల చేయాలని సంకల్పించిందని, ఈమేరకు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి ఆమోదంకోసం పంపడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ భగవంతరావు విన్న ఇక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

ప్రభుత్వం తమ కోర్కెలో గల న్యాయాన్నివరిశీలించి, ఆమోదిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ప్రభుత్వం ఆమోదం రాకముందే డ్రైవర్లు, నౌకర్లు, అసెంబ్లర్లు, తదితర సిబ్బంది జీతాలు పెంచడం జరిగిందన్నారు.

వాణిజ్య విభాగంలో పని చేస్తున్నవారి వేతనాలను ఒక ఉపసంఘం పునఃపరిశీలించిందని, వారి జీతాలను పునర్వ్యవస్థీకరించారని ఆయన చెప్పారు.

ఖాదీ బోర్డును గత 21వ తేదీ నుంచి వస్త్రదుకాణానికి ముగ్గురు వస్త్రులతో తిరిగి ఏర్పాటు చేశారు. అప్పటివరకు ఏడుగురు సభ్యులు ఉన్నారు. అందులో ఇద్దరు ప్రభుత్వోద్యోగులు.

ఖాదీ బోర్డు నుంచి వీసవారు తీసుకున్న ఋణానికి ఏ విధంగా హామీ ఇవ్వగలరో తనకు అర్థం కావడంలేదని ఆయన అన్నారు. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ సంస్థను గట్టిగా పాటించడం ముచ్చటయినా బోర్డువారి ధ్యేయ సాధనకు ఉపకరించదన్నారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల విభాగాలను వేరుచేసి మరొక పెద్ద సంస్థతో కలిపివేయాలన్న సూచనలను ఆయన పునరుద్ఘాటించారు.

మెరవళయాం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 23 వ తేదీల వత్తులు పరస్పరం బర్తీలు వినుకొనగా ముగ్గురికి గాయాలు తగిలినట్లు తిరువల్వేలి వార్త.

హాజీపూర్ సమీపంలో బస్సు ప్రమాదం

40 మందికి గాయాలు

పాటియాలా, జూన్ 25— హాజీపూర్‌కు మూడు మైళ్ళ దూరంలో గల రోడ్ మట్టి సమీపంలో పెళ్ళివారిని తీసుకువెడుతున్న బస్సు ప్రమాదంతో 40 మందికి గాయాలు తగిలాయి. ఇద్దరికి తీవ్రంగా గాయాలు అయినాయి. బస్సులో మూడు మందికి పైగా ప్రయాణం చేస్తున్నారని టాపు మీద కూడ కూర్చున్నారని హాజీపూర్ సబ్ డివిజనల్ అధికారి పత్రికా విలేకరికి తెలియజేశారు. మరొక బస్సుకు త్రోవ ఇస్తున్న సందర్భంలో ప్రమాదం జరిగిందన్నారు.

ప్రయాణీకుల బస్సులో బాంబు పేలుడు

పూంచ్ పట్టణంలో దుర్ఘటన: పాక్ విద్రోహకచర్యగా భావన

జమ్మూ, జూన్ 25— ఇక్కడికి 165 దూరంలోగల పూంచ్ పట్టణంలో ఒక ప్రయాణీకుల బస్సు అందులో ఉంచిన బాంబు పేలడంవల్ల మొత్తం పూర్తిగా ధ్వంసమయింది.

బస్సుకండక్టర్‌కు గాయాలయినాయి. బస్సు స్టాండులో బస్సువున్నప్పుడు పేలుడు ప్రమాదం సంభవించింది. చాలామంది ప్రయాణీకులు బస్సులోనుంచి దిగారు.

పాకిస్తాన్ విద్రోహకులు బస్సులో బాంబు ఉంచిఉంటారని విశ్వసిస్తున్నారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 26

Applications are invited for undermentioned posts. Age as on 1.1 1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23×10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications for both Part 'A' and Part 'B' with treasury receipt or crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 26th July, 1965 (9th August, 1965 for applicants from abroad).

Posts at S. Nos. 12, 13 and 21 permanent. Posts at S. Nos. 4 and 23 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 9 and 10 permanent but appointment in lien vacancy. Posts at S. Nos. 19 and 20 temporary but likely to be made permanent. Post at S. No. 15 temporary but likely to last indefinitely. Posts at S. Nos. 1, 2, 3, 5, 6, 7, 8, 11, 14, 16, 17, 18 and 22 temporary but likely to continue.

Post at S. No. 13, and one post each at S. Nos. 5, 18 and 21 reserved for Scheduled Castes; one post at S. No. 18 reserved for Scheduled Tribes, if such suitable candidates available; otherwise treated as unreserved.

PART 'A'

1. ONE PROFESSOR OF AGRICULTURAL PHYSICS, POST-GRADUATE SCHOOL OF I.A.R.I., NEW DELHI. Pay Rs. 900—50—1250. Age 45 years and below. Qualifications essential (i) Master's Degree in Physics or Agricultural Physics of a recognised University or equivalent. (ii) About seven years' teaching and research experience in any major branch of Physics as applied to Agriculture as evidenced by published papers.

2. ONE RADIOLOGICAL SAFETY OFFICER, DIVISION OF AGRICULTURAL PHYSICS, I.A.R.I., NEW DELHI. Pay Rs 700—50—1250 Age 40 years and below. Qualifications essential (i) Master's Degree in Physics or Agricultural Physics or Nuclear Physics of a recognised University. (ii) About seven years' research experience in the application of Physics to problems on Agriculture, preferably using Radio isotopes, as evidenced by published papers. (iii) Experience in the handling and distribution of Radio active isotopes.

3. ONE CHEMIST, PLANT INTRODUCTION DIVISION, I.A.R.I., NEW DELHI. Pay Rs. 700—50—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's Degree in Chemistry or Biochemistry or Associate I.A.R.I in Soil Science and Agricultural Chemistry with specialisation in Biochemistry. (ii) About seven years' experience of research in Biochemistry in relation to agricultural problems as evidenced by published papers (iii) Specialisation in Protein Chemistry.

4. ONE ASSISTANT PROFESSOR OF BIOCHEMISTRY, NATIONAL SUGAR INSTITUTE, KANPUR, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs. 700—50—1250. Age 45 years and below Qualifications essential (i) M.Sc. Degree in Biochemistry or Chemistry of a recognised University or equivalent. (ii) About five years' research experience in Biochemistry, preferably relating to Microbiological study of moulds, yeasts and bacteria employed in fermentation industries

5. FOUR LECTURERS IN PHYSICS, ARMY CADET COLLEGE, POONA. Pay. Rs. 400—30—640—40—800. Age 35 years and below Qualifications essential (i) At least second class Master's Degree in Physics from a recognised University or Institution or equivalent. (ii) About four years' teaching experience in a recognised college or University or Defence Training Establishment.

6. ONE AGROSTOLOGIST, HIMACHAL PRADESH. Pay Rs. 630—40—750/40—950/50—1200. Age 35 years and below. Qualifications essential (i) Master's Degree in Agricultural Botany of a recognised University or Associateship of I.A.R.I. with specialisation in Genetics and Plant Breeding (ii) About seven years' research experience in plant breeding, preferably on forage crops in temperate areas, as evidenced by published papers. (iii) Good working knowledge of Hindi.

7. ONE ASSISTANT VIRUS PATHOLOGIST, INDIAN INSTITUTE OF SUGARCANE RESEARCH, LUCKNOW, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) M Sc Degree in Botany or Agriculture with specialisation in Plant Pathology or Associate I.A.R.I. in Mycology and Plant Pathology or equivalent. (ii) About two years' research experience in Plant Viruses as evidenced by published papers.

8. SIX SENIOR RESEARCH ASSISTANTS, BOTANY DIVISION, INDIAN AGRICULTURAL RESEARCH INSTITUTE, NEW DELHI. Pay Rs 325—15—475—EB—20—575. Age 30 years and below Qualifications essential . M.Sc Degree in Botany or in Agriculture with specialisation in Genetics or Associate I.A.R.I. in Botany with specialisation in Genetics and Plant Breeding.

9. ONE ANIMAL PHYSIOLOGIST AT I.V.R.I., IZATNAGAR, MINISTRY OF FOOD AND AGRICULTURE (DEPTT. OF AGRICULTURE). Pay Rs. 700—50—1250. Age 45 years and below. Qualifications essential (i) Master's Degree in Animal Physiology from a recognised University or equivalent (ii) Five years' research experience/teaching experience at Post-graduate level in Animal Physiology

10. ONE RESEARCH OFFICER (JUNIOR SCALE), CENTRAL INLAND FISHERIES RESEARCH INSTITUTE, BARRACKPORE, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs. 400—40—800—50—950. Age 35 years and below Qualifications essential (i) M.Sc Degree in Zoology from a recognised University or equivalent. (ii) About three years' research experience in Capture Fisheries preferably research work.

11. ONE ASSISTANT ENTOMOLOGIST IN THE PL-480 SCHEME ON "RESISTANCE TO TWO MAJOR STORED GRAIN PESTS IN WORLD COLLECTION OF WHEAT", DIVISION OF ENTOMOLOGY, I.A.R.I., NEW DELHI. Pay Rs. 350—25—500—30—590—EB—30—800— EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) Master's Degree in Zoology or Agriculture with specialisation in Entomology or in Entomology or' Associateship of I.A R I. in Entomology or equivalent (ii) About two years' experience in research work on plant resistance to insect attack as evidenced by published papers

12. ONE ARCHITECT, DELHI ELECTRIC SUPPLY UNDERTAKING, MUNICIPAL CORPORATION OF DELHI. Pay Rs 700—40—1100—50—1250. Age 40 years and below. Relaxable for Government servants and employees of Delhi Municipal Corporation Qualifications essential (i) Degree in Architecture of recognised University or equivalent (ii) About 5 years' professional experience after a degree or equivalent qualification in architecture including experience in designing of Electrical Sub-station, Power Station and Housing Schemes.

13. ONE ASSISTANT PROFESSOR IN MECHANICAL ENGINEERING (ENGINEERING DRAWING & DESIGN), DELHI COLLEGE OF ENGINEERING, DELHI. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Bachelor's Degree in Mechanical Engineering (Specialisation in Engineering Drawing and Design) of a recognised University or equivalent (ii) About five years' professional or research and teaching experience

14. ONE PRINCIPAL, INDUSTRIAL TRAINING INSTITUTE, TAKYEL, IMPHAL, GOVERNMENT OF MANIPUR. Pay Rs. 225—20—425—EB—25—600. Age 40 years and below. Qualifications essential (i) Diploma in Mechanical Engineering from a recognised Institution or equivalent. (ii) About five years' experience, preferably as an Instructor in a Technical Teaching Institute.

15. ONE REGIONAL DIRECTOR, NATIONAL DISCIPLINE SCHEME, MINISTRY OF EDUCATION. Pay Rs. 700—40—900 Age between 35 and 45 years, for all including Government servants Qualifications essential (i) Degree of a recognised University. (ii) About five years' experience of administration in the Education Department of a Civil or Military organisation with knowledge of Government rules and regulations or service as Senior Supervisor in N.D S. (iii) Some experience as teacher or Instructor.

16. ONE LECTURER IN GEOGRAPHY, ARMY CADET COLLEGE, POONA, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—30—640—40—800 Age 35 years and below Qualifications essential (i) At least a second class Master's Degree in Geography from a recognised University or Institution. (ii) About four years' teaching experience in a recognised college or Defence Training Establishment.

17. ONE LECTURER IN HINDI, ARMY CADET COLLEGE, POONA, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—30—640—40—800. Age 35 years and below. Qualifications essential (i) At least a second class Master's Degree in Hindi from a recognised University or equivalent (ii) About four years' teaching experience in a recognised college or Defence Training Establishment

18. SIX LECTURERS IN ENGLISH. ARMY CADET COLLEGE, POONA, MINISTRY OF DEFENCE. Pay Rs 400—30—640—40—800 Age 35 years and below. Qualifications essential (i) At least second class Master's Degree in English from a recognised University or equivalent (ii) About four years' teaching experience in a recognised college or Defence Training Establishment

19. ONE LADY LECTURER IN EDUCATION, GOVERNMENT WOMEN'S COLLEGE, AGARTALA, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 275—15—350—20—390—EB—20—550—EB—20—650. (On a starting pay of Rs. 370 p.m.). No higher initial pay admissible. Age 35 years and below Qualifications essential: At least second class Master's degree in Education from a recognised University or equivalent.

20. ONE LADY LECTURER IN ENGLISH, GOVERNMENT WOMEN'S COLLEGE, AGARTALA, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 275—15—350—20—390—EB—20—550—EB—20—650. (On a starting pay of Rs 370 p.m.). No higher initial pay admissible. Age 35 years and below Qualifications essential: At least second class Master's Degree in English from a recognised University or equivalent.

21. TWO ASSISTANT LIBRARIANS (GENERAL), NATIONAL LIBRARY, CALCUTTA, MINISTRY OF EDUCATION. Pay Rs. 350—25—500—30—590—EB—30—830—EB—35—900. Age 35 years and below. Qualifications essential (i) Master's Degree of a recognised University or equivalent. (ii) Degree or Diploma in Librarianship of a recognised University/Institution or equivalent. (iii) About 5 years' experience in a responsible capacity in a Library of standing.

22. ONE LADY SUPERINTENDENT, SCHOOL AND HOME FOR MENTALLY RETARDED PERSONS UNDER THE DIRECTORATE OF SOCIAL WELFARE, DELHI. Pay Rs. 425—25—500—30—680 Age between 30 and 40 years. Qualifications essential (i) Master's Degree in Psychology with Degree or Diploma in Education *OR* Master's Degree in Education (with specialisation in Education of the Mentally retarded) (ii) About three years' experience in teaching or administration preferably in an institution for the Mentally Retarded.

23. ONE ASSISTANT PUBLICITY OFFICER, GOVERNMENT OF PONDICHERRY. Pay Rs. 300—25—600. Age 30 years and below Qualifications essential (i) Degree of a recognised University or equivalent, with proficiency in English and Tamil. (ii) About two years' experience in journalistic/publicity/public relations work under Government or in a news agency or publicity organisation of standing.

PART B

BULK RECRUITMENT—METALLURGY

Applications are invited for appointment to permanent and temporary Class I and Class II posts (continuous) bulk recruitment requiring qualifications in Metallurgy. This is also a general advertisement and notice for continuous recruitment for 1965. Candidates who have applied in response to earlier advertisements Nos 39 and 52 of 1964 dated 26-9-64 and 26-12-64 and advertisement No. 13 dated 27-3-65 need not apply. Candidates should clearly specify the categories of the posts for which they wish to be considered Applications received will be considered for posts which may be pending with the Commission and also for vacancies reported to Commission thereafter Candidates may apply giving their preference etc. in prescribed application forms. Some of the posts will be reserved for Scheduled Castes/Tribes candidates if suitable candidates are available, otherwise treated as unreserved *Category 'A'*—General Central Service Class I/Defence Science Service Class I e.g. Senior Scientific Officer Grade I, Senior Inspecting Officer, Ministry of Defence, Chemist and Metallurgists, Ministry of Railways etc *Category 'B'*—General Central Service Class I (Junior)/Defence Science Service Class I (Junior) e.g Assistant Director Grade I, Small Scale Industries Organization, Lecturer (Senior Scale) in Metallurgy, Delhi Polytechnic, Assistant Development Officer Grade I, Ministry of Industry and Supply, Assistant Director of Inspection (Metallurgy), D.G.S &D, Senior Scientific Officer Grade II, Ministry of Defence etc. *Category 'C'*—General Central Service Class II/Defence Science Service Class II e.g. Posts of Junior Scientific Officers/Assistant Inspecting Officers Appraisers (Metallurgical Experts, Customs Department)., Metallurgists, P & T Workshop Organisation/Examiner of Patents & Designs, Patents Office, Calcutta/Assistant Inspecting Officer, D G S &D /Scientific Officer, National Test House, Calcutta/Junior Scientific Officer, Ministry of Defence etc. *Category 'D'*—General Central Service Class II (Non-gazetted) e g. Scientific Assistant (Physical), D.G.S &D etc. *Pay Category 'A'*—Rs. 700—40—1100—50/2—1400/Rs. 700—50—1250/Rs. 700—40—1100—50/2—1300. *Category 'B'*—Rs. 400—400—450—30—600—35—670—EB—35—950/Rs 400—40—800—50—950. *Category 'C'*—Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900/Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830 *Category 'D'*—Rs 325—15—475—EB—20—575 Higher initial pay may be granted to specially qualified and experienced candidates. *Age*—40/35/30 years and below on 1-1-65 for Categories 'A'/'B'/'C' and 'D' (45/40/35 years and below for Category 'A'/'B'/'C' and 'D' for Scheduled Castes and Scheduled Tribes candidates, and 45 years and below in the case of displaced persons who have migrated from East Pakistan on or after 1-1-1964, 50 years for such displaced persons of East Pakistan belonging to Scheduled Castes/Tribes). Relaxable for Government servants. In case of Indian employees of the Government of Burma discharged owing to constitutional changes in that country, the conditions regarding upper age limit may not be enforced. For others, age limits will be strictly adhered to, save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years *Qualifications Essential* (i) A Degree/Diploma in Metallurgy of a recognised University/Institution or equivalent. (ii) Candidates with about 5 years' experience will be considered for Senior Class I posts, and with 2 years' experience for Junior Class I posts

**SECTION OFFICER

వియత్నాం పోరాటం కొనసాగితే...

ఆగ్నేయాసియాలో సంక్షోభం ఏర్పడగలదని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

మద్రాసు, జూన్ 25— దక్షిణ వియత్నాంలో పోరాటం కొనసాగిన పక్షంలో అది కేవలం ఉత్తర, దక్షిణ వియత్నాంలకు మాత్రమే పరిమితం కాదని, మొత్తం ఆగ్నేయాసియాలోని సంక్షోభం, ప్రమాదకర పరిస్థితి ఏర్పడగలదని, ఇది ఇండియాకు మంచిది కాదని కేంద్రమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ ఉద్ఘాటించారు.

శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అమెరికా అక్కడ చైనాను ప్రతిఘటిస్తున్నది కాబట్టి వియత్నాంపై అమెరికా విధానాన్ని ఇండియా బలపరచాలని కొన్ని వర్గాలు కోరుతున్నాయని దిబుతున్నారని అన్నారు.

వియత్నాంలో పోరాటం చైనా ప్రతిఘటన నమను గాక చైనా సిద్ధాంతం ప్రకారం కావడానికి తోడ్పడుతుందని అమె అన్నారు.

కొద్ది దేశాలు తప్ప మిగతా ప్రపంచమంతా వియత్నాం అమెరికా విధానాన్ని ప్రతిఘటిస్తున్నవని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

అమెరికాలోకూడా ప్రభుత్వానికి వ్యతిరేక అభిప్రాయం ప్రబలుతున్నట్లు పత్రికలలో వార్తలు వస్తున్నవని అమె అన్నారు. అమెరికాను విల్సన్ బలపరుస్తున్నందుకు బ్రిటన్‌లో శ్రీప్రతికేత కలదని, అదుపుతప్పితే వియత్నాంలో శాంతి స్థాపనకు పొరపాటును కొనడానికి కామన్వెల్తు ప్రధానుల వద్ద తీసుకున్న పొరపాను అయన వినియోగించుకొన్నారని శ్రీమతి గాంధి చెప్పారు.

ఏలూరు డ్రయినేజి పథకం

రు. 320 వేల అప్పుకై రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 24— ఏలూరులో డ్రయినేజి పథకం అమలుకు రాష్ట్ర నిధులనుండి 320 వేల రూపాయల ఋణం మంజూరు చేయవలసిందిగా ఏలూరు మునిసిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

లగ్జెంబర్గు జాతీయ దినోత్సవం వందర్షంలో లగ్జెంబర్గు ప్రభువుకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అభినందన సందేశం పంపినట్లు న్యూఢిల్లీ వార్త.

రాయలసీమ క్షామ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రణాళికాసంఘంహామీ

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేంద్రం స్వీకరించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 24—

నాగార్జున సాగర్ ప్రాజెక్టును కేంద్రం స్వీకరించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ప్రణాళికా సంఘాన్ని అభ్యర్థించారు.

ఆంధ్రప్రదేశ్ నాల్గవ ప్రణాళిక ముసాయిదాపై ప్రణాళికా సంఘంతో నేడు జరిపిన చర్చల సందర్భంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ అభ్యర్థన చేశారు. రాష్ట్రం నాల్గవ ప్రణాళికలో భాగంగా కాకుండా నాగార్జున సాగర్ మహా కేంద్ర రంగంలోని ప్రాజెక్టుగా స్వీకరించాలని అయన కోరారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పరంగానే వెనుకబడిపోయినదని, అందుచేత రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యం యివ్వాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేంద్రం స్వీకరించాలనే ప్రతిపాదనవల్ల ప్రణాళికా సంఘం తన అభిప్రాయాన్ని వ్యక్తపరచలేదని తెలుస్తున్నది.

జాతీయ అభివృద్ధి మండలి వచ్చే ఆగస్టు 9, 10 తేదీలలో ఇక్కడ సమావేశమయినప్పుడు రాజస్థాన్ కాల్వ పథకం వంటి ప్రాజెక్టులను మరికొన్నింటిని కేంద్రం స్వీకరించాలనే సమస్యను లేవనెత్తవచ్చునని అనిపిస్తున్నారు.

ఇటు ప్రాంతాలయిన రాయలసీమ అభివృద్ధికి నాల్గవ ప్రణాళికలో ప్రత్యేక దర్యాప్తు గైకొనడం అవసరమని ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఇటు ప్రాంతాల సమస్యను జాతీయ సమస్యగా పరిగణించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక మెహతా మాదనపై ఆంధ్రప్రదేశ్ నాల్గవ ప్రణాళికలోని వ్యవసాయ, విద్యా పారిశ్రామిక రంగాల పథకాల విషయం పునఃపరిశీలించడానికి ముఖ్యమంత్రి సమ్మతించారు.

వ్యవసాయ రంగం కేటాయింపులను హెచ్చించ వలసినదిగా ప్రణాళికా సంఘం సూచించినది. మరింతగా నవిపాటలను చూపించడానికి గ్రామీణ పథకాలకు ఆధిక ప్రాధాన్యం యివ్వాలని కోరింది. నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాల విషయంలో కొత్త ప్రాజెక్టు అమలుపరచడానికి ముందు ప్రస్తుత పథకాలను పూర్తిచేయాలని చెప్పినట్లు తెలుస్తున్నది.

దక్షిణ ప్రాంతం విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పాటు దృష్ట్యా రాష్ట్ర ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేటాయింపులో కోతపెట్టే సూచన కానవస్తున్నది.

అల్జీర్స్ సభ జయప్రదం చేయడానికి కృషి

అల్జీరియా విదేశాంగ మంత్రి వివరణ

అల్జీర్స్, జూన్ 25— ఆఫ్రో-ఆసియన్ మహాసభను విజయవంతం చేయడానికి శక్తి వంచనలేకుండా కృషిచేయాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ గమాల్ అబ్దుల్ నాసర్, చైనా ప్రధాని చౌ ఎన్-లైతో తనతో చెప్పినట్లు అల్జీరియా విదేశాంగ మంత్రి శ్రీ అబ్దు లాజీజ్ బౌటెఫ్లికా విన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ బౌటెఫ్లికా కయిరో నుంచి తిరిగి వచ్చారు. అయన అల్జీరియన్ రేడియో విలేకరితో మాట్లాడుతూ, తాను కయిరోలో వున్న ఒక్క రోజులోను నాసర్‌తోను, చౌ ఎన్-లైతోను సుదీర్ఘ సంభాషణలు జరిపినట్లు తెలిపారు. తాను చౌ ఎన్-లైతో జరిపిన చర్చలు పూర్తిగా సత్ఫలప్రదమైనవని అయన అన్నారు.

ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచడానికి ఉద్దేశించిన అన్ని సత్ప్రయత్నాలను చైనా బలపరుస్తున్న కారణంగా తమ చర్చలు ఫలప్రదమైనవని శ్రీ బౌటెఫ్లికా పేర్కొన్నారు.

కొత్త అల్జీరియా ప్రభుత్వాన్ని ఈజిప్టు బలపరచడానికి రెండు దేశాల లక్ష్యాలు ఒకటి కావడమే కారణమని అయన అన్నారు.

అల్జీరియన్, ఈజిప్షియన్ విప్లవాలు సోషలిజం, అరబ్ సమైక్యం - ఈ రెండు లక్ష్యాల సాధనకు కృషి కొనసాగించగలవని అయన ప్రకటించారు.

కయిరోలో బెన్ బెల్లా అనుకూల ప్రదర్శనలు

కయిరో, జూన్ 25—సుమారు 50 మంది విద్యార్థులు బెన్ బెల్లా చిత్రంగల అట్టలను చేతబూని ఇక్కడి అల్జీరియా రాయబార కార్యాలయంముందు ప్రదర్శన జరిపారు. పోలీసులకు మధ్య సంఘర్షణ జరిగింది.

విద్యార్థులు ఈరాయబార కార్యాలయంలోకి ప్రవేశించిన సందర్భంలో ఈ సంఘర్షణ జరిగింది.

బెన్ బెల్లాను వెంటనే విడుదల చేయాలని అల్జీరియన్ విద్యార్థి సంఘం కయిరో లాబరాటరీ మొన్ననొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అల్జీర్స్‌కు చౌఎన్-లై రాక

అల్జీర్స్, జూన్ 25— చైనా ప్రధాని చౌఎన్-లై విన్న అల్జీర్స్ చేరుకొనగలరని, మొన్న ఇక్కడకు వచ్చిన చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్-యీ ప్రకటించారు.

అఫ్రో-ఆసియన్ శిఖరాగ్ర సభ మహా విజయాన్ని సాధించగలదన్న నమ్మకం తనకు కలదని సామ్రాజ్యవాదులు, అభివృద్ధి విరోధకులు ఎత్తుగడలన్నీ తప్పక విఫలం కాగలవని చెన్-యీ పేర్కొన్నారు.

బాండుంగ్‌లో జరిగిన ఆఫ్రో-ఆసియన్ దేశాల ప్రథమ మహాసభకంటే ఈ శిఖరాగ్ర సభ మరింత విజయాన్ని సాధించగలదని, ఇందుకు కారణం ఈసారి ఆఫ్రికాలో జరగడమేనని అయన అన్నారు.

సామ్రాజ్యవాదానికి, వలస, నయావలస విధానాలపై జరిపే పోరాటం ఈ శిఖరాగ్రసభ ముందున్న ప్రధాన సమస్య అని చెన్-యీ అన్నారు.

వియత్నామ్ శాంతి సంఘం

సైగాన్, వాషింగ్టన్‌లు బలపరచినట్టు విల్సన్ ప్రకటన

లండన్, జూన్ 25 — వియత్నామ్‌లో శాంతిసాధనకు కామన్వెల్తు ప్రతినిధివర్గాన్ని నియమించినందుకు, అమెరికా, దక్షిణ వియత్నామ్‌ల హర్షం ప్రకటించడమేగాక, ఈ ప్రతినిధివర్గానికి స్వాగతమివ్వడానికి సిద్ధంగా వున్నవని బ్రిటిషు ప్రధాని హెరాల్డు విల్సన్ విన్న ఇక్కడ కామన్వెల్తు సభలో ప్రకటించారు.

వియత్నామ్ సమస్యతో నేడుగా సంబంధంగల దేశాలతో తర్కించి జరపడం, జరపకపోవడం ఈ ప్రతినిధివర్గానికి చెందిన వ్యవహారమని సోవియెట్ యూనియన్ భావించింది.

రష్యా సమాధానం వ్యతిరేక వైఖరితో కూడినది కాదని విల్సన్ అన్నారు.

చైనా, ఉత్తర వియత్నామ్‌ల ఇంత వరకు సమాధానాలు సంతలేదని అయన చెప్పారు.

కామన్వెల్తు ప్రతినిధివర్గం విషయ సైనివిధ దేశాల అభిప్రాయాలు తెలుసుకొనడానికి పత్రికలు అడిగిన ప్రశ్నలకు విల్సన్ పైవిధంగా సమాధానాలు చెప్పారు.

కామన్వెల్తు ప్రతినిధివర్గం కొన్ని ముఖ్యమైన రాజధాని నగరాలను ప్రస్తుతానికి సందర్శించే అవకాశం ఇప్పుడు కిప్పుడే లేకపోయినప్పటికి, ఈ ప్రతినిధివర్గం రద్దు కావడమనేది జరగబోదని విల్సన్ చెప్పారు.

అనుకూల పరిస్థితి ఏర్పడినప్పుడు ఈ ప్రతినిధివర్గం తన కార్యక్రమాన్ని సంపూర్తిగా నిర్వహించగలదని అయన తెలిపారు.

చైనా సరిహద్దు సమీపంలో అమెరికా విమానదాడి

సైగాన్, జూన్ 25— చైనా సరిహద్దుకు 70 కిలోమీటర్ల దూరంవరకు అమెరికా జెట్ బాంబర్ విమానాలు ఉత్తర వియత్నాంలోకి చొచ్చుకొని వెళ్ళి బాంబుల వర్షం కురిపించినవి. విమాన దాడికి గురియయి పెద్ద ఆయుధగిడ్డంగి నాశనమయినట్టు ప్రకటించారు.

ఫ్రాన్సుతో దక్షిణ వియత్నాం దౌత్య సంబంధాల రద్దు

సైగాన్, జూన్ 25— ఫ్రాన్సుతో తమ దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నట్టు దక్షిణవియత్నాం విన్న మధ్యాహ్నం ప్రకటించింది.

అల్జీర్స్‌లో విదేశాంగమంత్రులసభ:

శ్రీ స్వర్ణసింగ్ హాజరుకారా?

న్యూఢిల్లీ, జూన్ 25— భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ అల్జీర్స్‌కు "అర్జంటుగా వెళ్ళగలరా"ని చెప్పబడినవి అయితే ప్రధాని శ్రీ శాస్త్రితోపాటు ఆదివారం ఉదయం ఢిల్లీ వచ్చివిలేదని ఇంకా తెలియలేదని విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

ప్రధాని శ్రీ శాస్త్రి ఆదివారం ఉదయం అయిదు గంటలకు ఢిల్లీ వస్తారు. అయన ప్రయాణం చేసున్న విమానం కైరోలో 50 నిమిషాల సేపు అగుతుంది. అయితే విమానాశ్రయంలో ప్రధాని శాస్త్రి ప్రెసిడెంట్ నాసర్ సమావేశం జరిగేది లేదని ఇంకా తెలియరాలేదు

కామన్వెల్తులో 13 ఆసియా, ఆఫ్రికాదేశాలు చేర్చిన అదేశం మేరకు అల్జీర్స్‌లోవున్న భారత అధికార ప్రతినిధివర్గం శ్రీ సి. ఎస్. ఝా నాయకత్వాన వ్యవహరించగలదని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. ఆఫ్రో-ఆసియన్ మహాసభను వాయిదాపేయాలని 13 దేశాల నాయకులు అభ్యర్థించారు.

అల్జీర్స్‌లో మహాసభ జరపాలని నిర్ణయించిన పక్షంలో భారత ప్రతినిధి వర్గం పైకి ఏమిటి అని ప్రశ్నించగా, కొత్తగా అదేశాలు వచ్చేదాకా ఆగుకుంటుందని ఆ ప్రతినిధి అన్నారు.

వియత్నాం సమస్య:

కామన్వెల్తు శాంతిసంఘం లక్ష్యం నెరవేరదా?

ఇండియా ఆశావహంగా లేనట్టు లండన్‌లో అభిజ్ఞవర్గాల వెల్లడి

చర్చలలో సైగాన్ ప్రభుత్వాన్ని, విముక్తి సంఘటనను సమానంగా పరిగణించాలని ఎన్‌క్రుమా సూచన

లండన్, జూన్ 24—

వియత్నామ్‌లో శాంతిసాధనకు ఏర్పడిన కామన్వెల్తు ప్రతినిధి వర్గం ఆశించిన లక్ష్యాలు నెరవేరగలవనడంలో ఇండియా ఆశావహంగా లేదని అభిజ్ఞ వర్గాలవారు నేడిక్కడ తెలియజేశారు.

కామన్వెల్తు ప్రతినిధి వర్గాన్ని మాస్కో రావివ్వమని సోవియెట్ యూనియన్ విన్నవించిన ప్రకటన వల్ల చైనా, ఉత్తర వియత్నామ్‌ల ఈ ప్రతినిధి వర్గాన్ని బలపరచనందువల్ల క్లిష్టమైన పరిస్థితి ఏర్పడిందని ఈ వర్గాల వారు పేర్కొన్నారు.

అల్జీరియా రాజధాని అల్జీర్స్‌లో సంభవించిన అల్లర్లు, అలజడికి సంబంధించిన కొన్ని వార్తలనుబట్టి ఆఫ్రో-ఆసియన్ దేశాల శిఖరాగ్ర సభకూడా వస్తుగిరిపోయినవని ఇండియా అభిప్రాయపడుతున్నట్లు ఈ వర్గాలవారు చెప్పారు.

ఒకవేళ అల్జీర్స్ శిఖరాగ్ర సభను జరిపినప్పటికి అనేక ఆఫ్రో-ఆసియన్ దేశాలు హాజరుకాకపోవచ్చునని కూడా ఇండియా అభిప్రాయపడుతున్నదట.

ఇట్టి పరిస్థితిలో శిఖరాగ్ర సభను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు పూర్తిచేయవలసిందిగా అల్జీరియా ప్రభుత్వాన్ని వత్తిడి చేయాలన్న పలహా సమంజసం కాదని ఈ వర్గాలవారు తెలిపారు.

ఎన్‌క్రుమా ప్రకటన

లండన్, జూన్ 24—దక్షిణ వియత్నామ్‌లో అంతర్యుద్ధంలో పాల్గొన్న రెండు పోటీ ప్రభుత్వాలుగా కమ్యూనిస్టు జాతీయ విముక్తి సంఘటనను, సైగాన్ ప్రభుత్వాధికారులను, కామన్వెల్తు శాంతి సంఘం పరిగణించాలని ఘనా అధ్యక్షుడు క్వామే ఎన్‌క్రుమా నే డిక్కడ సూచించారు.

కామన్వెల్తు ప్రతినిధివర్గం (వియత్నాం శాంతి సంఘం) వియత్‌కాంగ్ గెరిల్లా రాజకీయపక్షమైన జాతీయ విముక్తి సంఘటనను ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గంలో భాగంగా పరిగణించిన పక్షంలో, సైగాన్ అధికారులను కూడా అమెరికా ప్రతినిధివర్గంలో భాగంగానే పరిగణించాలని ఎన్‌క్రుమా పేర్కొన్నారు.

వియత్నామ్‌లో శాంతి సాధనకై వియమించిన కామన్వెల్తు ప్రతినిధివర్గంలోని నలుగురు సభ్యులలో ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా ఒకరు.

దక్షిణ వియత్నాంలోని రెండు ప్రత్యర్థి వర్గాలమధ్య ఒప్పందం కుదిరే ప్రాతిపదికపై శాంతి సంప్రతింపులు జరగడానికి గల అవకాశాలను అన్వేషించాలని అయన చెప్పారు.

ప్రెసిడెంట్ ఎన్‌క్రుమా నేడొక ప్రత్యేక ప్రకటనలో ఇంకా ఇలా తెలియజేశారు:

"జాతీయవిముక్తి సంఘటనను దక్షిణ వియత్నామ్ ప్రభుత్వంగా కొన్ని దేశాలు గుర్తిస్తున్నవని, మరికొన్ని దేశాలు సైగాన్ అధికారులతో దౌత్య సంబంధాలు కలిగి వున్నవి.

"ఏ ప్రభుత్వాన్ని గుర్తించాలన్న విషయంలో మన మధ్య భేదాభిప్రాయాలు ఏ విధంగా వున్నప్పటికి, మన శాంతిసంఘం ప్రయోజనాల దృష్ట్యా జాతీయ విముక్తి సంఘటనను, సైగాన్ అధికారులను, అంతర్యుద్ధంలో పాల్గొన్న రెండు ప్రత్యర్థి ప్రభుత్వాలుగా మనం పరిగణించాలి. ఈ దృష్టితో సంప్రతింపులు జరపడానికి ప్రయత్నించాలి.

"అన్నిపక్షాల సమావేశం జరగాలి"

"వియత్నామ్ పోరాటంతో సంబంధంగల ఇతర రెండవ అంశం; ప్రణాళికా విధానంలో ఏదో ఒక రూపంలో కామన్వెల్తు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఈ సమావేశం కామన్వెల్తు దేశాలమధ్య సహకారం పెంపొందడానికి విశ్వాసాత్మకమైన సూచనలు చేసేదిగా వుండాలని అయన చెప్పారు.

మూడవ అంశం: పౌర విమానయాన యంత్రాంగాన్ని పటిష్ఠం చేయాలని. అనేక కామన్వెల్తు దేశాలు ఈ రంగాన్ని విస్తరించవలసివున్నవని, ఈ సమస్యపై చర్చించడానికి ప్రత్యేక సంఘం వుండాలని విల్సన్ సూచించాడు.

సాంకేతిక పరిశోధనల విషయంలో కామన్వెల్తు దేశాల మధ్య సహకారం పెంపొందాలని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన సూచనను విల్సన్ అంగీకరించాడు.

బ్రిటన్ ఆర్థికంగా అనేక చిక్కులను ఎదుర్కొంటున్నదని, ఈ చిక్కులు లోగడ అధికారంలోవున్న కన్సర్వేటివ్ ప్రభుత్వంవల్ల ఏర్పడినవని విల్సన్ పేర్కొన్నాడు.

కామన్వెల్తు దేశాలమధ్య కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలను పక్షపాతంగా అమలుజరపాలని కోరాడు.

ఈ సందర్భంలో అయన కామన్వెల్తు చక్కెర సరఫరా ఒప్పందాన్ని ప్రస్తావించి, ఇది పక్షపాతంగా అమలుజరుపబడుతున్నదని అన్నాడు. చక్కెర ఒప్పందం పక్షపాతంగా అమలుజరగడంలేదని ఇస్రైలు ప్రతినిధి పేర్కొన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం మూడు టన్నుల చక్కెర ధరతో, బ్రిటన్‌లో తయారైన ఒక మధ్యరకం కారును కొనగోలు చేయగలిగే వారమని. ఇప్పుడు అదే రకం కారుకొనడం అయ టన్నుల చక్కెర వెలను చెల్లించవలసి వస్తున్నదని అయన చెప్పాడు. దీన్నిబట్టి చక్కెరధర ఇతర వస్తువుల ధరలతో పరితూగే విధంగా స్థిరీకరించలేదని తేట తెల్లమవుతున్నదన్నాడు.

బ్రిటన్‌లో జాతివివక్షత

బ్రిటన్‌లో జాతి వివక్షత పెచ్చరిల్లిపోతున్నదని, కామన్వెల్తు సమావేశం ముగిసిన సందర్భంలో వెలువడే సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని ప్రస్తావించి ఖండించవలసి ఇస్రైలు ప్రతినిధి సూచించాడు.

చైనాకు ఆఫ్రికన్ దేశాల చెంపపెట్టు

అల్జీర్స్, జూన్ 24 — అల్జీరియా కొత్త ప్రభుత్వంపట్ల చైనా తన వైఖరిని మార్చుకునే అవకాశం వున్నదట. ఆఫ్రికాలోని అనేక విప్లవ ప్రభుత్వాలు కర్నల్ బౌమెడియన్ ప్రభుత్వాన్ని గుర్తించి విరాకరించడంద్వారా చైనాకు చెంపపెట్టు పెట్టడం కారణమని భావిస్తున్నారు.

కొత్త ప్రభుత్వాన్ని చైనా ఎంతో అభ్యర్థతో గుర్తించడం అనేక దేశాల నాయకులకు విస్మయం కలుగజేసిందని అంటున్నారు. ఆఫ్రికా విప్లవానికి చైనా సమర్థన అని వివరం బూటకం అని, పైపై మాటలని వారు గుర్తించారు.

ఆఫ్రో-ఆసియన్ మహాసభను ఎట్టి పరిస్థితులలోనైనా జరపాలని చైనా చేస్తున్న ప్రయత్నాలు ఆఫ్రో-ఆసియన్ సంప్రదాయం దృష్ట్యా కాకుండా స్వీయజాతీయ ప్రయోజనాల పాదపక్షం ఉద్దేశించినదనే వివరం తేటతెల్లమయినదని ఆఫ్రికన్ నాయకులకు కమనీయ్‌కులిగినది.

నాసర్ అల్జీరియా పర్యటన రద్దు

కయిరో, జూన్ 25— ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ శ్రీ నాసర్ అల్జీరియాలో అధికార పర్యటనను రద్దు చేసుకొన్నట్లు విన్న ఇక్కడ విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఆఫ్రో-ఆసియన్ మహాసభ తర్వాత శ్రీ నాసర్ అల్జీరియాలో పర్యటించవలసి వున్నది. ఆఫ్రో-ఆసియన్ మహాసభ జరిగిన పక్షంలో శ్రీ నాసర్ హాజరుకాగలరని, అయితే వెంటనే తిరిగి కయిరో రాగలరని తెలియవచ్చింది.

కేంద్రమంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధికి పట్టణ మునిసిపాలిటీ సన్మానం జరిపినట్టు పంపబడిన వార్త.

అణువణువు సమావేశాన్ని ఏర్పాటు చేయడమే వియత్నాం సంక్షోభం పరిష్కారానికి ఏకైక మార్గం. అయితే యుద్ధవిరమణ జరగకపోతే ఇట్టి సమావేశాన్ని ఏర్పాటుచేయడం దుర్లభం.

"అమెరికా విమానదాడులు ముందుగా నిలిచిపోవాలి"

"ఇట్టి సంప్రతింపుల ప్రారంభం కావడానికి చైనా ప్రాథమికి చర్యగా, ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులు నిలిచిపోవాలి. దక్షిణ వియత్నాంకు పంపిన తన సైనిక దళాలను అల్జీరియా తక్షణం ఉపసంహరించడం అత్యవసరమని నేను భావిస్తున్నాను.

"కామన్వెల్తు శాంతి సంఘానికి బ్రిటిషు ప్రధాని విల్సన్ నాయకత్వాన్ని నేను పూర్తిగా బలపరచుతున్నాను. ఈ ప్రతినిధివర్గానికి విల్సన్ నాయకుడుగా వుండడమంటే నిస్పాక్షికమైన దర్యాప్తు కావన్న వాదనను నేను అంగీకరించను.

"విల్సన్ నాయకత్వంవల్ల వత్పరితాలు సేకరగలవా లేదా అనే విషయంలో నాకు సందేహాలు వున్నవి, కాని ఒక సారంటూ ఈ విషయమై నిర్ణయానికి వచ్చిన తర్వాత దానికి కట్టుబడి వుండడం సమంజసం.

"విల్సన్ నాయకత్వంవల్ల అనేక ప్రయోజనాలున్నవి, అమెరికా ప్రభుత్వంలో విల్సన్‌కు మంచి పలుకుబడి వున్నది. ఇటు కామన్వెల్తు ప్రతినిధి వర్గం కావడంచేత అభిప్రాయాలను కూడా సమష్టిగానే వ్యక్తం చేసే, అవకాశమున్నది.

కామన్వెల్తు ప్రధానుల పరిశీలనతో ముగియనున్న సందర్భంలో తుది ప్రకటనను రూపొందిస్తున్నారు. ఈ ప్రకటనలో వియత్నాం శాంతి సంఘం, తదితర అంశాలు వుండగలవని అనుకొంటున్నారు.

ఈ తుది ప్రకటనలో రొడీషియాపై తీవ్రమైన అభిప్రాయభేదాలు కలవని ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటే చెప్పారు.

తాము చెప్పిన వివరాలకు అనుగుణంగా తుది ప్రకటన లేని పక్షంలో రూపాంతర ప్రకటన చేయగలమని అయన చెప్పారు.

తొమ్మిది రోజుల పాటు జరిగిన ఈ శిఖరాగ్ర సభలో ప్రధాన సమస్య ఆ సమస్యలో సంబంధం వున్న దేశాల రాజధానులకు కామన్వెల్తు శాంతి సంఘాన్ని పంపాలన్న ప్రతిపాదన ఒకటి.

ఈ ప్రతినిధివర్గాన్ని కలుసుకొనడానికి సోవియెట్ యూనియన్ తిరస్కరించింది.

చైనా, ఉత్తర వియత్నాంలు శాంతి సంఘాన్ని తిరస్కరించినట్టు అధికారపత్రికా ప్రకటించలేకపోయినా బ్రిటిషు ప్రధాని విల్సన్ నాయకత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

కమ్యూనిస్టు దేశాలు ఈ శాంతిసంఘాన్ని తిరస్కరిస్తున్నప్పటికి మనికి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ కలుసుకొనడానికి జెనీవా వెళ్ళాలని ఈ సంఘం సంకల్పిస్తున్నది. ఇటు వచ్చే వారం వాషింగ్టన్, సైగాన్‌ల సందర్శిస్తారు.

పోలీసులకు విద్యార్థులకు ఘర్షణ

హైదరాబాద్, జూన్ 25 — అదిలాబాద్‌లో నిన్న జరిగిన ఘర్షణలో ముగ్గురు పోలీసులు, కొందరు విద్యార్థులు గాయపడినట్లు వేడిక్కడకు అందిన సమాచారంద్వారా తెలియవచ్చింది. అయితే వివరాలు ఇంకా అందలేదు.

దక్షిణ రొడీషియాపై కామన్వెల్త్ దేశాల మధ్య అభిప్రాయ భేదాలు

లండన్, జూన్ 25—

కామన్వెల్తు దేశాల ప్రధానుల మధ్య రొడీషియా సమస్యపై ఏకాభిప్రాయం కుదరలేదని, ఈ సమస్యపై ఆఫ్రికన్ దేశాలు తమ సొంతప్రకటనను రూపొందించుకొనవచ్చునని గడచిన రాత్రి ఒక ప్రధాని తెలియజేశారు.

వాణిజ్యాభివృద్ధికి విల్సన్ త్రిసూత్ర పథకం

లండన్, జూన్ 24 —

కామన్వెల్తు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారం పెంపొందడానికి బ్రిటిష్ ప్రధాని విల్సన్ మూడు అంశాలను సూచించారు.

నే డిక్కడ జరిగిన కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఆర్థిక వ్యవహారాలపై చర్చ జరిగిన సందర్భంలో శ్రీ విల్సన్ మాట్లాడుతూ కామన్వెల్తు వాణిజ్యాభివృద్ధికి బ్రిటన్ ఇంతవరకు ఎట్టి నిర్దిష్ట పథకాన్ని రూపొందించలేదని కారణంగా, ఇందు నిమిత్తం ఒక పథకాన్ని రూపొందించే నిమిత్తం కామన్వెల్తు దేశాల వాణిజ్య శాఖ మంత్రుల సమావేశాన్ని ఇస్రైలులో వచ్చే సెప్టెంబర్‌లో ఏర్పాటు చేయాలని సూచించాడు.

మరొక అంశం; ప్రణాళికా విధానంలో ఏదో ఒక రూపంలో కామన్వెల్తు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఈ సమావేశం కామన్వెల్తు దేశాలమధ్య సహకారం పెంపొందడానికి విశ్వాసాత్మకమైన సూచనలు చేసేదిగా వుండాలని అయన చెప్పారు.

మూడవ అంశం: పౌర విమానయాన యంత్రాంగాన్ని పటిష్ఠం చేయాలని. అనేక కామన్వెల్తు దేశాలు ఈ రంగాన్ని విస్తరించవలసివున్నవని, ఈ సమస్యపై చర్చించడానికి ప్రత్యేక సంఘం వుండాలని విల్సన్ సూచించాడు.

సాంకేతిక పరిశోధనల విషయంలో కామన్వెల్తు దేశాల మధ్య సహకారం పెంపొందాలని పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ చేసిన సూచనను విల్సన్ అంగీకరించాడు.

బ్రిటన్ ఆర్థికంగా అనేక చిక్కులను ఎదుర్కొంటున్నదని, ఈ చిక్కులు లోగడ అధికారంలోవున్న కన్సర్వేటివ్ ప్రభుత్వంవల్ల ఏర్పడినవని విల్సన్ పేర్కొన్నాడు.

కామన్వెల్తు దేశాలమధ్య కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలను పక్షపాతంగా అమలుజరపాలని కోరాడు.

ఈ సందర్భంలో అయన కామన్వెల్తు చక్కెర సరఫరా ఒప్పందాన్ని ప్రస్తావించి, ఇది పక్షపాతంగా అమలుజరుపబడుతున్నదని అన్నాడు. చక్కెర ఒప్పందం పక్షపాతంగా అమలుజరగడంలేదని ఇస్రైలు ప్రతినిధి పేర్కొన్నారు.

రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం మూడు టన్నుల చక్కెర ధరతో, బ్రిటన్‌లో తయారైన ఒక మధ్యరకం కారును కొనగోలు చేయగలిగే వారమని. ఇప్పుడు అదే రకం కారుకొనడం అయ టన్నుల చక్కెర వెలను చెల్లించవలసి వస్తున్నదని అయన చెప్పాడు. దీన్నిబట్టి చక్కెరధర ఇతర వస్తువుల ధరలతో పరితూగే విధంగా స్థిరీకరించలేదని తేట తెల్లమవుతున్నదన్నాడు.

బ్రిటన్‌లో జాతివివక్షత

బ్రిటన్‌లో జాతి వివక్షత పెచ్చరిల్లిపోతున్నదని, కామన్వెల్తు సమావేశం ముగిసిన సందర్భంలో వెలువడే సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని ప్రస్తావించి ఖండించవలసి ఇస్రైలు ప్రతినిధి సూచించాడు.

దేశమంతటా మూడుటన్నుల క్లబ్బువంటి సంస్థల స్థాపన

నియమావళి రచనకు కేంద్ర ఆహార మంత్రి అధ్యక్షతన అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

భోపాల్, జూన్ 24—దేశమంతటా అధికోత్పత్తి సాధనకు "మూడు టన్నుల క్లబ్బు" వంటి సంస్థలను నెలకొల్పాలని పంట రాబడి అభివృద్ధి పథకాన్ని నేడు నిర్ణయించినది. క్లబ్బు నియమావళి రూపొందించడానికి కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన కమిటీని కూడా ఎన్నుకొన్నది.

రెండురోజులపాటు జరిగిన సమావేశం నేడు ముగిసినది. ఎకరానికి కొన్ని టన్నులను ఉత్పత్తి చేయగలమని రీడీలపరించే రైతులతో క్లబ్బులను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఇందుకుగా పంట దిగుబడి అభివృద్ధి, సరిపైడ్ విత్తనాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ అధ్యక్షులు సదస్సు జరిగినది.

"మూడు టన్నుల క్లబ్బు" వంటి సంస్థల ఏర్పాటుకు నియమావళి రూపొందించే జాతీయ అడ్‌హాక్ కమిటీకి కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. పనా ఇండియా పంటల దిగుబడి అభివృద్ధి, సరిపైడ్ విత్తనాల ఉత్పత్తిదారుల అసోసియేషన్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

ఇదివిధమైన అడ్‌హాక

బస్సులకు డీసెల్ ఆయిల్ కొరత

రాష్ట్రంలో కొన్ని సర్వీసుల నిలుపుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 25— ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థవారు డీసెల్ ఆయిల్ కొరతవల్ల కొన్ని బస్సు సర్వీసులను నిలుపుదల చేయవలసి వచ్చినట్టు ఇక్కడి వర్తమాన వివరణ ఇరవై తెలియవచ్చింది.

రోడ్డురవాణా సంస్థకు కావలసిన డీసెల్ ఆయిల్‌లో నాలుగవంతు మాత్రమే సప్లయి అవుతున్నదట. అమేరకు మాత్రమే బస్సు సర్వీసులు నడుస్తున్నవట.

రోడ్డు రవాణా సంస్థకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, బర్మాషెల్, ఎస్సో కంపెనీలనుంచి ఆయిల్ సప్లయి అవుతున్నది. బర్మాషెల్ కంపెనీవారు కోటామేరకు ఆయిల్ సప్లయి చేయక పోవడంవల్ల ఆర్. టి. సి. చిక్కులకు గురి అయింది.

ఈ కంపెనీలు ఆర్. టి. సి కి రోజుకు 37,000 లీటర్లు సప్లయి చేయవలసి వుండగా 20 వేల లీటర్లు మాత్రమే సప్లయి అవుతోంది.

ఈ పరిస్థితి కారణంగా మొత్తం రాష్ట్రంలో బస్సు సర్వీసులు తెగ్గోశారు. బస్సు సర్వీసులకు ఎంతవరకు తెగ్గోతగిలిందో, ఎన్ని సర్వీసులను రద్దుచేయవలసి వచ్చిందో కార్పొరేషన్ వారు చెప్పలేక పోతున్నప్పటికీ సర్వీసులను తగ్గించడం జరిగిందన్న విషయాన్ని వారు కాదనడం లేదు. ఎక్కడెక్కడ డీసెల్ ఆయిల్ కొరత ఏర్పడుతుందో జాగ్రత్తగా పరిశీలించి, ఎప్పటికప్పుడు సప్లయిలు అందజేస్తూ బస్సు సర్వీసులను వీలైనంతవరకు అవకుండా నిర్వహించేటట్టు చూడడానికి అధికారులు నిరంతరకృషి జరుపుతున్నారు.

డీసెల్ ఆయిల్ కొరతవల్ల బస్సుసర్వీసులను నిలిపివేయడం అనివార్యమైతే, ఏరూటులో ఎక్కువ ట్రిప్పులు బస్సులు నడుస్తున్నవో ఆ రూట్లలో బస్సులను తగ్గించవలసిందిగా అధికారులు డివిజనల్ కంట్రోలర్లకు ఆదేశాలు పంపారు. ఒకటి రెండు ట్రిప్పులు మాత్రమే నడిచే రూట్లలో బస్సులను నిలుపుదల చేయరాదని, ప్రజలకు వీలైనంత ఉపశమనం కలగకుండా చూడాలని వారు తెలియజేశారు.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వి. వి రామారావు మాట్లాడుతూ తాను నెల్లూరు జిల్లా కావలి దాటాక వెళ్ళి ఆయిల్ కోటాను పూర్తిగా సప్లయి చేయవలసిన అవసరాన్ని గురించి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో చర్చించి వచ్చానని, వారు సప్లయిలు పూర్తిగా అందించడానికి సమ్మతించారని తెలిపారు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, జూన్ 25—ఆర్.టి.సి. బస్సులు అనేకం హైస్పీడ్ డీసెల్ ఆయిల్ కొరతవల్ల ఆగిపోయాయి.

బస్సుల జాతీయకరణ జరిగిన నాటినుంచి ఏ కారణం చేతనైనేమి ప్రయాణీకుల కష్టాలు పెరుగుతున్నాయనే భావం ప్రబలుతున్నది.

వర్గీకృత ప్రకటనలు

వధువు కావలెను

నెలకు 500 రూపాయలు సంపాదించే ఒక బ్రాహ్మణ ఎలక్ట్రికల్ ఇంజినీర్‌కి వెంటనే వివాహమాడటం కొరకు వధువు కావలెను. గ్రాడ్యుయేట్ గానీ, మెడిసిన్ గాని చదివి ఉండవలెను. వయస్సు 20-24. వివరాలకు పోస్టుబాక్స్ నెంబర్ 1008. ఆంధ్రజ్యోతి అని వ్రాయండి

ప్రకటన

ఆంధ్ర జాతీయ కళాశాల
ఇండస్ట్రియల్ స్కూలు
రాజాపేట, మచిలీపట్నం.
పునఃప్రారంభము 1.7.65.

ఆంధ్రప్రభుత్వముచే రికగ్నైజ్ కాబడిన రెండు సంవత్సరముల కాలపరిమితిగల సర్టిఫికెట్ కోర్సులు ఏర్పరుచు. టర్నరు. మెషినిస్టు వెల్డరును. స్టోర్టుపారం ప్యాసైన విద్యార్థులు 50 వయస్సైనవారు తపాలా నిమ్నతో చేరే దరఖాస్తు చేయండి.

ఆర్. డి. యల్. నరసింహమూర్తి,
కరస్పాండెంటు.

టెండరు నోటీసు

విజయవాడ మునిసిపాలిటీ

విజయవాడ మునిసిపాలిటీవారికి పాయికానా దర్వాజా పెండర్లో ఉపహరించిన విధంగా సప్లయి చేయుటకుగాను నిర్ణీత పారములలో సీలువేసిన టెండర్లు ది. 6.7.65 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు సెక్రటరీగారిచే స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు, సెక్రటరీగారిచే టెండర్లు తెరువబడును. టెండరు పారములను 5.7.65 వ తేదీ సాయంత్రము 3 గంటల లోపల మునిసిపల్ ప్రెజిడెంట్ గారి ఆఫీసు నుంచి పొందవచ్చును. ఏవైనా ఇతర వివరములు కావలసినచోట మునిసిపల్ హెల్త్ ఆఫీసరుగారి ఆఫీసునుంచి ఆఫీసు పని చేయు దినములలో పొందవచ్చును.

టెండరుఫారం ఖరీదు రు. 3/-
టెండరు దరావత్తు రు. 175/-
తరువాత కట్టవలసిన దరావత్తు రు. 175/-

(సం) బి. రవీంద్రనాథ్,
మునిసిపల్ ఆఫీసు, సెక్రటరీ.
విజయవాడ, తేది 22.6.65, తెకె. 23/6.

టెండరు నోటీసు

విజయవాడ మునిసిపాలిటీ

విజయవాడ మునిసిపాలిటీ రోపుడు బండ్లను టెండర్లలో ఉపహరించిన విధముగా సప్లయి చేయుటకుగాను నిర్ణీత పారములలో సీలువేసిన టెండర్లు ది. 6.7.65 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు సెక్రటరీగారిచే స్వీకరింపబడును. తిరిగి అదే రోజు సాయంత్రము 4 గంటలకు, సెక్రటరీగారిచే టెండర్లు తెరువబడును. టెండరు పారములను 5.7.65 వ తేదీ సాయంత్రము 3 గంటల లోపల మునిసిపల్ హెల్త్ ఆఫీసరుగారి ఆఫీసునుంచి పొందవచ్చును. ఏవైనా ఇతర వివరములు కావలసినచోట మునిసిపల్ హెల్త్ ఆఫీసరుగారి ఆఫీసునుంచి ఆఫీసు పనిచేయు అన్ని దినములలో పొందవచ్చును.

టెండరుఫారం ఖరీదు రు. 3/-
టెండరు దరావత్తు రు. 375/-
తరువాత కట్టవలసిన దరావత్తు రు. 375/-

(సం) బి. రవీంద్రనాథ్,
మునిసిపల్ ఆఫీసు, సెక్రటరీ.
విజయవాడ, తేది 22.6.65, తెకె. 23/6.



షాలిమార్ బిస్కట్సు కంపెనీ విశాఖంతో కాకినాడలో నిర్మించబడిన బస్సు ప్రయాణీకుల షెడ్డు ప్రారంభోత్సవంలో కంపెనీ తరపున శ్రీ పారుపూడి వెంకట్రావు ప్రసంగిస్తున్న దృశ్యం. ఆయనకు ఎడమనుంచి మూడవ వారు సభాధ్యక్షులు శ్రీ దంటు భాస్కరరావు.

శ్రీమతి కొల్లి జానికమ్మ కాలధర్మం

సుప్రసిద్ధ దేశభక్తురాలు

కడమూరు, జూన్ 25— ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకుమార్ వర్మ జననీ శ్రీమతి కొల్లి జానికమ్మ తమ 90 వ పేట ఈనెల 20 వ తేదీన కాలధర్మం చెందారు. 1942 ఆగస్టు విప్లవం సందర్భంలో అనేకమంది అజ్ఞాత వీరులకు ఆమె ఆశ్రయమిచ్చారు.

ఈమెకు అయిదుగురు కుమార్లు, ఒక కుమార్తె, మనుమలు, మనుమరాండ్రు వున్నారు.

బాపట్లలో శ్రీ కొలకలూరి కోటయాచార్యులు మృతి

తెనాలి, జూన్ 25— శిల్ప, సాహిత్య ప్రియులు, పదార్థులు బాపట్ల వాస్తవ్యులు శ్రీ కొలకలూరి కోటయాచార్యులు తమ స్వగృహంలో ఈ నెల 21వ తేదీన మృతిచెందారు.

ఆంధ్ర శిల్పకళా పరిషత్ ఈయన మృతికి సంతాపం ప్రకటించింది.

హిందూపురంలో తంతి-తపాలా శాఖోద్యోగి మృతి

హిందూపురం, జూన్ 25— స్థానిక తంతి-తపాలా శాఖ ప్రధాన కార్యాలయంలో కోశాధికారిగా పనిచేస్తున్న శ్రీ అక్బర్‌సాహెబ్ మొన్న బెంగుళూరు ఆసుపత్రిలో మృతి చెందారు. ఇక్కడ తపాలా బ్రాంచ్‌లో పనిచేసిన శ్రీ అక్బర్ అనారోగ్యంతో నేపైన పదవిలో నియమితులైనారు.

జపాన్‌కు బైలదిల్లా కాకిరాయి ఎగుమతి

వచ్చే సంవత్సరాంతంనుంచి ప్రారంభం

ఉక్కుశాఖ పార్లమెంటరీ కార్యదర్శి వెల్లడి

విజయవాడ, జూన్ 25—

బైలదిల్లా నుంచి జపాన్‌కు కాకిరాయి ఎగుమతి వచ్చే సంవత్సరాంతానికి ప్రారంభం కాగలదని, విశాఖపట్నం రేవుపద్ద ఎగుమతి సదుపాయాలు సమకూర్చడం పూర్తికావస్తున్నదని కేంద్ర ఉక్కు-గనుల మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ దొడ్డా తిమ్మయ్య విన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

జగదల్‌పూర్, బిలాయ్, బైలదిల్లా, విశాఖపట్నం ప్రాంతాలలో గత కొద్దిరోజులలోను కర్యటించి శ్రీ తిమ్మయ్య విన్న ఇక్కడకు వచ్చారు. ఆయన నాగార్జునసాగర్‌కు బయలుదేరి వెళ్ళారు.

విశాఖపట్నంవద్ద అనిజాన్ని రైళ్ళనుంచి ఓడలలోకి ఎగుమతి చేయడానికి కావలసిన సదుపాయాలు సమకూర్చడం పూర్తికావస్తున్నదని, వచ్చే సంవత్సరం డిసెంబర్ నాటికి పూర్తికాగలదని ఆయన చెప్పారు. బైలదిల్లా గనులనుంచి విశాఖపట్నానికి కొత్తగా నిర్మాణంచేస్తున్న రైలుమార్గంకూడా అప్పటికి పూర్తికాగలదని భావిస్తున్నారు.

వచ్చే సంవత్సరం జపాన్‌కు ఎగుమతి చేయడానికి తగినంత కాకిరాయి సిద్ధంగా ఉండగలదు. ఇంతవుల్లా భారతదేశానికి వంద సంవత్సరాలకి 20 కోట్ల రూపాయల విదేశీమారకం లభించగలదనికూడా ఆయన చెప్పారు

బిలాయ్ విస్తరణ కార్యక్రమం విషయం ప్రస్తావిస్తూ రెండవ కొలిమి పూర్తికావడంతో, బిలాయ్ ఉక్కు ఉత్పత్తి తృతీయ ప్రణాళికాంతానికి 25 లక్షల టన్నులకు చేరగలదన్నారు. 35 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సంబంధించిన కార్యక్రమం కూడా కొనసాగుతున్నది. ఇంతకు కోసం రష్యాతో ఒడంబడిక మీద సంతకాలు చేసికోవడం కూడా జరిగినదని శ్రీ తిమ్మయ్య చెప్పారు.

అమెరికా మహాయ పథకంకింద త్వరలోనే విశిష్ట నిపుణుల బృందం భారతదేశానికి రాగలదని, ఇతర ముడి ఖనిజాలు ఎలి చగల ప్రాంతాల సర్వేలో వీరు సర్వే నిర్వహిస్తారని ఆయన తెలియచేశారు.

ఈ పరిశీలక బృందంవారు సేకరించిన సమాచారంపై పరిశోధన జరపడానికి నాగపూర్‌లో ఒక లేబరేటరీని కూడా ప్రారంభిస్తారని ఆయన చెప్పారు.

బైలదిల్లా-కాకినాడ కొత్త రైలు మార్గం

తూర్పు గోదావరి జిల్లా రైల్ ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

కాకినాడ, జూన్ 25— ఈ నెల 20 వ తేదీన స్థానిక పై. ఎం. వి. పి. హాల్‌లో తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ పట్టణం రైల్ ప్రయాణీకుల సంఘం మాజీ కార్యదర్శి శ్రీ పై. వి. కృష్ణరావు అధ్యక్షతన సమావేశమైనది.

కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణాజి సికింద్రాబాద్ ముఖ్య కేంద్రంగా ప్రత్యేక రైల్వే మండలాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దారి చూపించిందని ప్రసంగిస్తూ కాకినాడ నుంచి ముఖ్య మార్గాన్ని మళ్ళించే విషయం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రైల్వే మంత్రి వర్గంతో సంప్రతిస్తారని అన్నారు.

తరువాత అనేక విషయాలపై చక్కని తీర్మానాలను ఆమోదించింది.

విశాఖ రేవుకు ముడి ఇనుం రవాణాచేయడానికి బీజాపూర్ బైలదిల్లా నుంచి కాకినాడకు క్రొత్త రైలుమార్గాన్ని ఏర్పరచాలని తీర్మానించారు. వర్క్ శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు, ఎం. శ్రీరామమూర్తి, వి. వి. రమణ, ఎం. వీరభద్రరావు, శ్రీమతి డి. వరవ్యతీదేవి ప్రభృతులు ప్రసంగించారు.

అనంతపురంలో యువజన సమ్మేళనం జరుప సన్నాహాలు

అనంతపురం, జూన్ 25— వచ్చే నెల రెండవ వారాంతంలో రెండు రోజులపాటు ఇక్కడ "రాయలసీమ యువజన సమ్మేళనం" జరుప నిర్ణయించినట్టు అనంతపురంజిల్లా యువక సమాజ్ అధ్యక్షులు శ్రీ ఎ. కె. చేకమూడవన్ తెలియజేశారు. ఈ సమ్మేళనంలో పాల్గొన దలచినవారు ఈ నెల 23 వ తేదీలోపుగా "పటేల్‌రోడ్, అనంతపురం" చిరునామాకు తమ పేరు ప్రాంతీ పత్రికాలు పొందజేయవలసినదిగా అయన విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి

ఆదివారం, జూన్ 27
(శక 1887 ఆషాఢ 6)

విజయవాడ
357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శకలం, 7.30 అమరవాణి, 7.45 సుబ్బన్న సంగీత్, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 ప్రాంతీయ, 8.30 పాలవెల్లి, మ॥ 12.30 చిట్టిబాబు: వీణ, 1.00 రంగవల్లి (హైదరాబాద్‌నుంచి రిలే), 1.50 తెలుగులో వార్తలు, 2.00 వరిలావంనాటక (హైదరాబాద్‌నుంచి రిలే), సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం (హైదరాబాద్‌నుంచిరిలే), 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 విశ్వనాథ్ వంగీత, 7.45 వి. లక్ష్మి, 8.10 వి. లక్ష్మి, ఎస్. పి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, జె. వి. హనుమంతరావు: మృదంగం, 8.45 రాత్రి విశేష వేదిక (హైదరాబాద్‌నుంచి రిలే) 9.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.25 విరామ సంగీతం, 9.30 లయవిన్యాసం, 9.45 లలిత సంగీతం, 10.00 చిట్టిబాబు: వీణ, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ
405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 మంగళహారతి, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6.55 సూక్తిముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంకీర్తనం, 7.30 అమరవాణి (విజయవాడ నుంచిరిలే) 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 లలిత సంగీతం: ఆకాశవాణి గాయకి గాయక బృందం, 10.00 శ్రీ వాణీదేవి: గాత్రం, ప్రకాష్ పదేకా: వీణపు, మ॥ 12.30 చిత్రజగత్, 1.00 రంగవల్లి, 1.50 తెలుగులో వార్తలు, 2.00 ప్రాచీన సంగీత్, 2.20 బాల వినోదం, 3.00 పదిలావధానాటక, సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం, 6.20 హైదరాబాద్ బి వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్ బి వలె, 7.30 నగరవాణి, 8.10 విరామ సంగీతం, 8.15 చిత్రవీణ, 8.45 రాత్రి వికాసవేదిక, 9.55 రేపటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.15 డి ఎల్. కాబ్రా: పరోడీ, 10.35 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
39.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె, 8.00 హైదరాబాద్ ఎ వలె, 8.30 కె. అనంతరామారావు: వయొలిన్, బి.ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె, 2.10 వాద్యసంగీతం, 2.20 హైదరాబాద్ ఎ వలె, సా॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం, 7.30 వాద్య గోష్ఠి, 9.30 రామ్నాథ్ కృష్ణన్, 10.30 హైదరాబాద్ ఎ వలె, 10.35 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ
416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.45 మంగళగానం, 7.30 చిత్రగానం, 8.00 మధురగీతం, 8.15 ఆర్. వేదవల్లి, మ॥ 12.30 కీర్తనమాల, 1.00 హిందుస్థానీ సంగీతం, 1.30 గానమంజరి, 1.50 గీతమంజరి, 2.25 మధురై బి. ఎ, రామమూర్తి 3.00 జలతరంగ, 3.15, సా॥ 5.30 సి. ఎస్. పరోజిని, 7.30 ఎం. ముత్యయ్య: వీణ, 8.00 జి. పి. ఎస్. కృష్ణమూర్తి, 8.55 విరామ సంగీతం, 9.00 జి. పి ఎస్. కృష్ణమూర్తి, 10.30 వాతావరణ సూచన, జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి
211.3మీ (1420 కిలోసై)

ఉ॥ 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మద్రాస్ ఎ వలె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతమంజరి, 7.30 మధురై బి. ఎ. రామమూర్తి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 మద్రాస్ ఎ వలె, మ॥ 10.45 అట విడుపు, 1.00 వాద్యగోష్ఠి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 గీతమంజరి, 1.50 తెలుగులో వార్తలు, 2.00 మధురగీతం, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.20 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6.35 పి. ఎస్. సరోజిని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 కళానిధి, 8.55 నేటివిశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.15 జన గణ మన, ప్రసార సమాప్తి.

హాస్టల్స్‌కు కోచింగ్ ఉపాధ్యాయులు

నియామకానికి ఖమ్మంలో అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, జూన్ 25 — ఖమ్మం జిల్లా ప్రయివేట్ హాస్టల్స్ మేనేజర్ల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. రాష్ట్ర సంఘాయతీ రాజ్యమండలి అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. తెలంగాణా ప్రాంతీయ ప్రయివేట్ హాస్టల్స్ మేనేజర్ల సంఘం అధ్యక్షులు, కార్యదర్శి శ్రీ కత్తుల శాంతయ్య స్వాగతం చెప్పారు. స్థానిక హరిజన గర్ల్స్ హాస్టల్ అధ్యక్షులు శ్రీ హీరాలాల్ మొరియా, ప్రయివేట్ హాస్టల్ మేనేజింగ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు శ్రీ కోదండ పుల్లయ్య, మదిర హరిజన హాస్టల్ అధ్యక్షులు శ్రీ కె. ప్రకాశ్ రెడ్డి, ఇల్లెందు హరిజన హాస్టల్ మేనేజరు శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు హాస్టల్స్ కర్తవ్యాలు సమస్యల గురించి ప్రసంగించారు. కార్యదర్శి ప్రధాన అంశంపై తీర్మానాలు చేశారు

హరిజన హాస్టల్స్‌లో విద్యనభ్యసించేవారు రాలు పిల్లలని, వారి తల్లిదండ్రులుకూడా విద్యలేనివారేనని కనుక పిల్లలవిద్యాసౌకర్యార్థం ఒక ప్రత్యేక కోచింగ్ ఉపాధ్యాయుని నియమించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించినది.

కార్యదర్శి శ్రీ బి. లాల్‌సింగ్ వందన సమర్పణ చేశారు.

అనంతపురంలో శ్రీ అనుభవానందస్వామి ఉపన్యాస సప్తాహం

అనంతపురం, జూన్ 25—అఖిలాంధ్ర సాధు సమ్మేళన్ అధ్యక్షులు, బాపట్ల రామకృష్ణాశ్రమ స్థాపకులు జగద్గురువంద స్వామి భారతీయ సంస్కృతి, వేదాంత తత్వం గురించి గత వారం రోజులుగా ఇక్కడ ఉపన్యసిస్తున్నారు. అయన తమ ఉపన్యాసంలో హిందూమతాన్ని హిందూమతం అని చెప్పడంకంటే సనాతన ధర్మం అని చెప్పడం సమంజసమన్నారు. భారతీయ సంస్కృతి మూడు విధాలుగా వున్నదని అయన చెబుతూ. కాకిక సంస్కృతిలో ప్రకృతి శక్తులను ఉపయోగించుకొని మానవుడు పుష్కలతిని సాధించవలెనని, ధార్మిక సంస్కృతి కలిగి సర్వ సమాన తను సాధించవలెనని. ఆధ్యాత్మిక సంస్కృతి కలిగి శాశ్వత సుఖశాంతులను పొందవలెనని పేర్కొన్నారు.

ఏలూరు సినిమా ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం నిర్వహణ

ఏలూరు, జూన్ 25— ఏలూరు పట్టణ సినిమా ఎంప్లాయీస్ అసోసియేషన్ వార్షికోత్సవం జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ మేకా పుల్లారావు అధ్యక్షతన ఇటీవల జరిగినది. జిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి. ఎస్. ప్రకాశరావు, శ్రీ ఎం. రామచంద్రరావు శ్రీ కె. సాల్మన్ ప్రభృతులు మాట్లాడారు. ఈ క్రింది వారికి మాతన కార్యవర్గం ఎన్నికయినది:

అధ్యక్షులు శ్రీ మాగంటి భూపతిరావు. ఉపాధ్యక్షులు శ్రీ ఎం. పురిరాజు, కోశాధికారి శ్రీ జి. బాలజీరావు. కార్యదర్శులు శ్రీ కె నాగభూషణం, శ్రీ భీమని రామారావు. సహకార్యదర్శులు వట్టుకుడు.

టెండరు నోటీసు

ఏలూరు, జూన్ 25—బాపట్ల పంచాయతీ సమితి గ్రామీణయువజన సమితి వార్షికసర్వసభ్య సమావేశం ఇక్కడ ఎంపీడీఓ ఆఫీసులో 27 వ తేదీ మిట్టమధ్యాహ్నం జరుగుతుందని కన్వీనర్ శ్రీ పై. జి. కె. పెద్ద తెలియజేశారు.

ఎకరాకు 28 బస్తాల దాన్యం పండు

ప్రత్తిపాడు రైతులకు బహుమతులు

తాడేపల్లిగూడెం, జూన్ 25—ప్రత్తిపాడులో ఒక పథకం అధ్యక్షతవహిస్తూ ఆర్. డి. ఓ శ్రీ పి. సత్యనారాయణమూర్తి స్థానిక రైతుల ఉత్సాహాన్ని, అధికపంటకోసం వారు పడిన శ్రమను ప్రశంసిస్తూముందు ముందు ఎక్కువ ధాన్యం పండించవలసిన అవసరాన్ని వివరించారు.

ఎక్కువ పంట పండించిన వారికి ఇచ్చే బహుమతులను శ్రీ పిల్ల రామచంద్రరావు విరాళంగా ఇచ్చారు పల్లజర్ల పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ వట్టికూటి వెంకటరామారావు బహుమతి ప్రదానంచేశారు. సర్వశ్రీ తాడివర్తి పెద్దబ్బాయి, తాడివర్తి వెంకటరామయ్య, లొల్లా వెంకన్నలు ఎకరాకి అధిక దాన్యధాన్యం పండించినందుకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు.

శ్రీ సుబ్బారావు ఎకరాకు 28 బస్తాల దాన్యధాన్యం పండించారు.

విజిలెన్స్ కమిటీ

సంధ్యాలలో ఏర్పాటు

సంధ్యాల జూన్ 25— కర్నూలు జిల్లా కర్తెర్ ఈక్రిందిపట్టులలో ఇక్కడ విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు : కార్యదర్శి శ్రీ మల్లు సుబ్బారెడ్డి అధ్యక్షులు, శ్రీయుతులు అత్మకూరు నాగభూషణశెట్టి, జి. వి సుబ్బయ్య, దేశాయి శ్యామరావు, నెరవాటి బాలసుబ్బయ్య, జి. అబ్దుల్లా సాహెబ్, బొల్లెద్దుల నరసింహులు. వేవుల సుబ్బారాయుడు, మునిసిపల్ సెక్రటరీ, ఎన్ మంగారాయుడు, తహశీల్దార్ ఎన్. సత్యనారాయణ.

విజయవాడలో శ్రీ శివరామకృష్ణ క్షేత్ర నిర్మాణం : విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 25—ఇక్కడి శ్రీ రామనామ సంకీర్తన సంఘంవారు కృష్ణలంకలో శ్రీ శివరామకృష్ణ క్షేత్రం నిర్మాణం నిమిత్తం విరాళాలు కోసం విజ్ఞప్తి చేయగా ఇప్పటికి సుమారు రూ 27,000 ల నిధి ఏర్పడినదని, ఇంకా కొమ్మిది వేల రూపాయలు కావలసి వున్నదని. ఉదారులైన ఆస్తికులు విరివిగా విరాళాలు ఇచ్చి తగు సహాయం చేయవలసినదని ఆ సంస్థ తరపున ప్రధాన కార్యదర్శి శ్రీ విశ్వనాథ రామస్వామిరాజు నేడు విజ్ఞప్తి చేశారు.

అదనపు సౌకర్యాల కల్పనకు ఆందోళన

ప్రదర్శనలలో పాల్గొనవలసిందని ఉపాధ్యాయ పరిషత్‌వారి విజ్ఞప్తి

బందరు, జూన్ 25—ఆంధ్ర ప్రాథమిక ఉపాధ్యాయ పరిషత్తు కార్యదర్శి శ్రీ వి. వి సుబ్బయ్య ఇలా వ్రాస్తున్నారు :

"ఈ నెల 26, 27 తేదీలలో ఆంధ్రప్రదేశ్‌లోని అనేక వృత్తి సంఘాలు అదనపు సౌకర్యాల కోసం ఆందోళన సాగిస్తాయని తెలుస్తున్నది. ఈనాటి పరిస్థితులలో వారి కోర్కెలు సహేతుకం కాదనే ఉద్యోగి కాని, పౌరుడు గాని వుండడు. కాని దేశంలో అల్లకల్లోల పరిస్థితులకోసం ఎదురుచూస్తున్న విదేశ శత్రువులు, వారి కార్యకలాపాలకు దోహదం కలిగే పనిచేయడం దేశ భక్తులకు ఉచితం కాదన్న విషయం మరువరాదు ఈ స్థితిలో ప్రభుత్వంకూడా కొంత ఔదార్యం చూపి ఆందోళన సాగించవలసిన పరిస్థితి రాకుండానే చేయగలదని విశ్వసిస్తున్నాను.

"సమస్యలపై, కోర్కెలపై ఎంతటి ఏకీభావంవున్నా సాధన మార్గాలలో మాత్రం కొందరితో ఏకీభవించలేకపోతున్నాం. కనుక 26, 27 తేదీలలో జరిగే ఆందోళన మహాజన్లు పరంగే నడిచేటట్టు చేయవలెనని, ప్రదర్శనల వంటి కార్యక్రమాలలో ఉపాధ్యాయ సంఘాలు పాల్గొనడం లేదని మనవి చేస్తున్నాను."

మార్కాపురం కేంద్రంగా కొత్తజిల్లా

ఏర్పరచవలెనని సమితి తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, జూన్ 25 — మొన్న ఉదయం జరిగిన మార్కాపురం పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పరచవలెనని కోరుతూ తీర్మానించారు. సమావేశానికి ప్రెసిడెంట్ శ్రీ అంకె రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

హైదరాబాద్, జూన్ 25— కడపజిల్లా పాలూరు గ్రామంలో మొన్న ప్రత్యర్థి వర్గాల మధ్య కొట్లాట జరిగిన పరిణామంగా ఒకరు మరణించారు.

ఏడుగురు కర్రలు, బరిసెలు తీసుకుని విడ్రమ్మన్న వ్యక్తిని హత్యచేసినట్టు తెలియవచ్చింది.

వివాహ మహోత్సవాలు

పాలకొల్లు, జూన్ 25— నర్సాపురం వాస్తవ్యులు టవున్ కాంగ్రెస్ కమిటి ప్రెసిడెంట్, మునిసిపల్ కౌన్సిలర్ "ఆంధ్రజ్యోతి"విలేకరి శ్రీ కాశనవత్తనారాయణమూర్తి తృతీయ పుత్రిక సౌభాగ్యవతి వరోజినికి చేబ్రోలు వాస్తవ్యులు శ్రీ కట్టా గంగధరం పుత్రుడు చిరంజీవి వెంకటేశ్వరావుకు 18 వ తేదీ పుదయం నర్సాపురంలో వివాహ మహోత్సవం వైభవంగా జరిగినది. వధువు తండ్రి ప్రముఖుల పదుపయలను ఆశీర్వదించారు.

• • •

శ్రీ చింతా శేషారావు కుమారుడు చిరంజీవి రామకు, శ్రీ ఎం. సూర్యనారాయణ కుమార్తె సౌభాగ్యవతి కమలాలకుమారికి విజయనగరం మహారాజ కళాశాల బాయిస్ హాస్టల్‌లో 18 వ తేదీన వివాహం జరిగింది.

• • •

విజయవాడ, జూన్ 25— శ్రీ బొడ్డపాటి వెంకటసుబ్బారావు కుమార్తె సౌభాగ్యవతి వెంకాయమ్మకు, ఏలూరు వాస్తవ్యులు శ్రీ పుణ్యమూరుల వెంకటకేశవకృష్ణారావు పుత్రుడు చిరంజీవి కృష్ణగోపాల్‌కి ఇచ్చి జూన్ 19 వ తేదీరాత్రి వివాహం జరిపారు.

• • •

కాకినాడ, జూన్ 25— స్థానిక రాటరియన్ శ్రీ కె. సి. హెచ్. మోహనరావు తన సోదరి సౌభాగ్యవతి ప్రభావతి దేవికి కె. జి. రాజాని ఇచ్చి తమ వివాహంలో వివాహం జరిపారు. వజ్రపుడు పురప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

• • •

గుంటూరు, జూన్ 25— కాటికొండవారి వాస్తవ్యులు శ్రీ ఎర్రమనేని సీతారామయ్య తృతీయ పుత్రిక సౌభాగ్యవతి నాగమణికి పెదకాకాని వాస్తవ్యులు శ్రీ పాలడుగు హనుమంతరావు పుత్రుడు చిరంజీవి పట్టాభిరామప్రసాదరావుకు కన్యాదాన వ్యవగ్రహంలో 23వ తేదీన వివాహం జరిగింది.

• • •

అంబాజీపేట, జూన్ 25—శ్రీ బాసిన సూర్యనారాయణరావు సోదరుడు చిరంజీవి సన్నారాయణరావుకు శ్రీమతి మల్లిఖార్జునుడు కుమార్తె సౌభాగ

ధరవరలు

విజయవాడ, జూన్ 25—

పండ్లు, కాయలు [1000]

[illegible] కొత్తది	200.00
[illegible]	310.00
[illegible]	180.00
[illegible]	300.00

కలియన్ మార్కెట్

[illegible]	293.00
[illegible]	3.00

బియ్యం ధరలు

వంకాయ (కిలో) 100 కి గ్రా	74.00
అక్కుపట్	63.00

అపరాలు

[illegible]	68.00
[illegible]	59.00
[illegible]	80.00
[illegible]	107.69
పేడలపగ కొత్తది	82.00
పేడలపగ పప్పు	116.25
పేడలపగ పూపె	237.00

ధాన్యం ధరలు

[illegible]	29.20
[illegible] (కిలో)	34.50

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 25—ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈనెల 26 వ తేదీన విజయవాడ నుంచి నందిగామ బయలు దేరి వెడతారు.

జూన్ 27వ తేదీన ఉదయం నందిగామలో కొత్త హైస్కూలు భవనానికి ప్రారంభోత్సవం చేసి ఆ రోజు సాయంత్రం రాజధాని చేరుకుంటారు.

ఎడ్యుకేషనల్

శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్ తణుకు (పశ్చిమ గోదావరి జిల్లా)

ఈ పాలిటెక్నిక్‌లో వివిధ డిప్లొమా కోర్సులలో 1965-66 విద్యా సంవత్సరం ప్రవేశం కలిగింది. పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించుటకు కడపటి తేదీ, 5.7.65 పరీక్షకు హాజరు పొందగలవచ్చును.

ప్రిన్సిపాల్.

ది కృష్ణా డిస్ట్రిక్టు కో ఆపరేటివు మార్కెటింగు సొసైటీ లిమిటెడ్, విజయవాడ

బహిరంగ వేలము

కృష్ణా డిస్ట్రిక్టు కో ఆపరేటివు మార్కెటింగు సొసైటీ లిమిటెడ్, విజయవాడ వారి 1960 నం॥ లిస్టెడ్ స్టేషన్ వేగను ఎ. పి. కె. 4476 (ఎడ్రోజు ఇంజను)న్ను మరియు 4 నిలువు ఉక్కు కొలిడీసిల్ ఇంజన్లను తే./5.7.1965 శోక్రవారము మధ్యాహ్నము 3 గంటలకు ఏలూరు రోడ్డు మీద లక్ష్మీ టాకీసు ఎదురుగా వున్న మా సొసైటీ ఆఫీసువద్ద వేలము వేయబడును. కావలసినవారు రు. 200.00 ఆ డిపాజిట్టుచెల్లించి వేలములో పాల్గొనవచ్చును. పై మా వరకుడు ఇతర వివరములు సంబంధిత తెలుసుకొనవచ్చును.

(సం) యమ్. అప్పలనరసయ్య, బిజినెస్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ సదహరించబడిన పనికి దవళేశ్వరం వర్క్స్ సూపరింటెండింగు ఇంజనీరు గారిచే సీలు వేయబడిన టెండర్లు 21.7.65 తేది సాయంకాలము మూడు గంటల లోపు వారి ఆఫీసు వద్ద తీసుకొనబడును.

పని పేరు: లంకపోడవరం తాలూకా [illegible] గ్రామం వద్ద దెయ్యాలగుమ్మి [illegible] చెరువును ఎర్పరించుట.

పని మొత్తపు సొమ్ము: రు. 3,560/-

బయానా సొమ్ము: రు. 9.43

కాంట్రాక్టు పారం: K2

టెండరు పారములు అమ్మబడు తేదీ: 13.7.65 నుండి 19.7.65 వరకు.

టెండరు పారముల అడిగి దవళేశ్వరం గోదావరి సెంట్రల్ డివిజన్ ఆఫీసులో చెల్లించి రసీదు పొందవలెను. అట్లు సాధ్యము కాకయిదల గవర్నమెంటు ట్రెజరీలో ఎగ్జిక్యూటివు ఇంజనీర్, గోదావరి సెంట్రల్ డివిజను, దవళేశ్వరం వారి పేర P. W. 111 Other remittences కు జమ కట్టి చలాన ధరకాస్తు పారములో జతపరచవలెను. ఈ చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండర్లు దవళేశ్వరం సూపరింటెండింగు ఇంజనీరు వారిచే 21.7.65 తేది 4 గంటలకు హాజరైన టెండరుదార్ల లేక వారి అనుమతి పొందిన ఏజంట్ల సమక్షమున తెరువబడును.

(సం) కె. వరదా చార్యులు
12.6.65 సూపరింటెండింగ్ ఇంజనీరు
దవళేశ్వరం వర్క్సు.

ఆంధ్ర యూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 25—1965 స్పెషల్, మే మాసాలలో జరిగిన ఈ క్రింది పేర్కొన్న పరీక్షలలో దిగువనెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారు.

ఎఫ్. ఎల్

ఫస్ట్‌క్లాస్ ఎవరూలేరు.

సెకండ్‌క్లాస్: 4 5 8 13 16 19 21 22 29 33 36 39 41 45 47

ఒకటవ డివిజన్‌లో ఉత్తీర్ణులు: ఎవరూలేరు

రెండవ డివిజన్‌లో ఉత్తీర్ణులు: ఎవరూలేరు

మూడవ డివిజన్‌లో ఉత్తీర్ణులు: 51 55 56

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును: 1 2 3 10 11 12 14 17 18 23 27 28 32 34 35 38 42

బి. ఎల్ డిగ్రీ ఫలితాలు

ఫస్ట్‌క్లాస్: 61 63

సెకండ్ క్లాస్: 58 59 60 64 67 68 69 70 71 72 74 75 76 77 78 79 82 83 84 85 86 90 92 93 98 99 100 102 103 104 105

ఒకటవ డివిజన్‌లో ఉత్తీర్ణులు: ఎవరూలేరు

రెండవ డివిజన్‌లో ఉత్తీర్ణులు: ఎవరూలేరు

మూడవ డివిజన్‌లో ఉత్తీర్ణులు: 88 96

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడును: 80 89 94 97

ఎం. ఎస్. సి. బ్రాంచి III బాటనీ - ఫైనల్

ఫస్టుక్లాస్: 690 692 693 695 698 699

సెకండ్ క్లాస్: 683 684 685 687 688 689 691 694 696 700

రాష్ట్ర సర్వీసు కమిషన్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 25 — ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు గత మే లో నిర్వహించిన ఈ దిగువ పేర్కొన్న నెంబర్లు గల అభ్యర్థులు దిగువ ఉదహరించిన పరీక్షలలో ఉత్తీర్ణులయినారు.

ప్రత్యేక పరీక్షలు

వ్యవసాయ శాఖ పరీక్ష

రిజిస్టరు నెంబర్లు: 3143 44 45 46 48-ఎ 49 50 51 52 54 3433 34 35 36 37 40 45 3591-ఎ 3839 41 42 43 44 45 46 47 49 52 54 55 57 58 59 60 4142 43 45 46 47 48 49 50 51 52 54 58-ఎ 59 60 62 4961 64 68 69 71 72 74 75 77 78 80 81 86 88 89 90 91 92 93 94 96 99 5001 03 04 05 06 07 5272 73 76 77 79 81 82 83 5458 64 5723 24 26 29 32 41 42 47 5896 97 98 99 6140 41 42 44 48 6610 11 12 13 6796 6801 02 03 04 05 06 7077 78 79 82 83 84 85 86 89 90 91 93 98 99 7266 67 68 69 70 71 73 7568 69 70 71 72 74 75 76 80 81 7931 32 33 34 34-ఎ 35 38 38 39 40 41 43 45 46 47 48 50 50-ఎ 54 55 56

5275 నెంబరు విద్యార్థి ఫలితము నిలుపుదల చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ సర్టిఫికేట్ షేపస్టీరియల్ సర్వీస్ డిపార్టుమెంటల్ పరీక్ష.

రిజిస్టరు నెంబర్లు: 1 201 202 651 652 1426 1676 1677 2091 2451 2551 2552.

పాఠశాలల డిప్యూటీఇనిస్పెక్టర్ల పరీక్షలు

హైదరాబాద్, జూన్ 25— ఏపిఎల్ నెం॥ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమిషనర్ నిర్వహించిన పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల (తెలంగాణా విభాగం) పరీక్షలలో పాల్గొనిన దిగువ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు.

1 2 3 5 8 10 11 13 19 21 26 27 25 నెం అభ్యర్థి జతపరచిన సమాచారం సరిగా చేయనందున పరీక్ష ఫలితం నిలుపుదల చేయడమైనది.

కాగజ్‌నగర్‌లో మహిళా భవనానికి శంకుస్థాపనోత్సవం

పిర్యూర్-కాగజ్‌నగర్, జూన్ 25 — ఇటీవల స్థానిక నవోదయ మహిళా మండలి కూడవ భవనానికి శ్రీమతి కళ్యాణి భండారి శంకుస్థాపనోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు పిర్యూర్ సేవర్ మిల్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఐ. ఎం. భండారి అధ్యక్షత వహించారు. శ్రీమతి ఎ. అన్నపూర్ణమ్మ ప్రార్థనతోపాటు శంకుస్థాపనకు సభకు రాష్ట్ర పాంపింగ్ మంత్రి సంజీవ సంజీవరెడ్డి తరపున శ్రీమతి తురగా జానకీరాణి హాజరయ్యారు. మండలి కార్యదర్శి ఐ. మారి యిక్కిణి వివరిక సమర్పించారు.

శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటన

చీరాల, జూన్ 25-కాంగ్రెసు అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తమ చీరాల కార్యక్రమాన్ని రద్దుచేసుకోవడంవల్ల జూన్ 26 వ తేదీ జరగవలసిన ఆంధ్రరత్న కాంస్య విగ్రహ ఆవిష్కరణోత్సవం వాయిదా పడిందని, జులై చివరి వారంలోగాని, ఆగస్టు మొదటి వారంలోగాని ఉత్సవం జరపడానికి ఏర్పాట్లు గావిస్తున్నట్లు ఆంధ్రరత్న స్మారక సంఘం కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య తెలియజేస్తున్నారు.

కేరళలో మధ్యంతర ఎన్నికలు

ఎక్కువౌతున్నట్టు వార్త

న్యూఢిల్లీ, జూన్ 25 — కేరళలో వర్తాంతర వివాహం ఉద్యమం ప్రజాదరణ పొందుతున్నట్టు కనబడుతున్నది. ఆ రాష్ట్రంలో వగబువ వారానికొక వర్తాంతవివాహం జరుగుతున్నది.

ఈ విధమైన వివాహాలు చేసుకున్నవారు ఒక సంఘంగా ఏర్పడి పత్యేక సంఘాలకు పాటుపడుతున్నారు. ఈ మధ్య ఈ సంఘం సమావేశమై ప్రభుత్వం నుంచి తాము పొందదగిన సౌకర్యాలను గురించి కొన్ని తీర్మానాలు చేశారు. ప్రత్యేక గృహావసతి ఉద్యోగవసతి. తమ పిల్లలకు విద్యావసతి మొదలైన వాటిని కోరుతూ ప్రభుత్వానికి మహజరు సమర్పించడానికి సంఘం నిశ్చయించింది. వర్తాంతర వివాహాలు ఎక్కువగా "నాయర్" కులంలో జరుగుతున్నాయి. అగ్రవర్ణాల హిందువులలో వర్తాంతర వివాహాలు చేసుకునేవారి సంఖ్య చాలా తక్కువని లెక్కలు తెలుపుతున్నాయి.

మహబూబ్ నగర్ పారిశ్రామిక వాడ

ఆగస్టులో ప్రారంభం

మహబూబ్‌నగర్, జూన్ 25— మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సహకార, పరిశ్రమల స్థాయీసంఘం ఈనెల 21 వ తేదీన సమావేశమై పారిశ్రామిక వాడలోని భవనాల కేటాయింపు కోసం దరఖాస్తులను పరిశీలించి సిఫార్సు చేయడానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డితో ఒక సంఘాన్ని నియమించింది. పై సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు.

మహబూబ్‌నగర్ పారిశ్రామిక వాడలోని యూనిట్ల నిర్మాణం పూర్తి అయి, పారిశ్రామిక వేత్తలకు కేటాయించడానికి ఆగస్టు నాటికి సిద్ధంగా వుంటాయి.

పారిశ్రామిక వాడలో 28 ఫ్యాక్టరీ యూనిట్లకు 15 లక్షల మంజూరు చేశారు. తొమ్మిది చివరకు 10.75 లక్షల అర్జీ పెట్టడం జరిగింది.

చిన్న కథల పోటీ

హైదరాబాద్, జూన్ 25—

హైదరాబాద్‌లోని రవీంద్రకళా ప్రచురణలవారు నిర్వహిస్తున్న చిన్న కథల పోటీకు దరఖాస్తులు వంపే గడువు జూలై 15 వరకు పొడిగించబడింది.

ఇబ్రహీంపట్నం పంచాయతీ సమితిలోని కొంగరకలాను గ్రామంలో విద్యుదీకరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిసంస్థ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు ప్రారంభోత్సవం చేస్తున్నదృశ్యం

ఆలపాటి మృతికి ప్రధాని సంతాపం

హైదరాబాద్, జూన్ 25—ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ పరిపాలనా వ్యవహారాలు, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య హఠాన్మరణానికి భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సంతాపం వెల్లడించారు.

ఆలపాటి మరణవార్త తనకు విభ్రాంతిని కలుగచేసిందని ముఖ్యమంత్రికి పంపిన సందేశంలో ఆయన పేర్కొన్నారు. ఒక విజ్ఞతగల సహచరుడిని మీరు కోల్పోయారు అని కూడా ఆయన తెలియచేశారు. ఆలపాటి కుటుంబానికి తన సానుభూతిని తెలియచేశారు.

గుజరాత్, మైసూరు గవర్నర్లు, మద్రాసు ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రికి సంతాప సందేశాలు పంపించారు.

పెక్కు సంస్థల సంతాప ప్రకటనలు

విజయవాడ, జూన్ 25— ఆంధ్రప్రదేశ్ పురపాలక, దేవాదాయ, ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య గారి మృతికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఏలూరులో ఏ అన్నపూర్ణదేవి మునిసిపల్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ "పెంటర్" ఉపాధ్యాయులు సభ, పాలకొల్లులోని శ్రీ సీతారామ ఫ్రెండ్స్ అసోసియేషన్, గుంటూరు జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్, గురుజాల సంఘాయితీ సమితి, అద్దేపల్లి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం, పొన్నూరు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం కమిటీవారు పత్రికాముఖంగా సానుభూతి తీర్మానాలు చేశారు.

వరంగల్ పురపాలక సంఘం శ్రీ అరిగె బుచ్చయ్య అధ్యక్షతన సమావేశమై శ్రీ ఆలపాటి వెంకటరామయ్య మృతికి సంతాపం వెలిబుచ్చుతూ రెండు నిమిషాల మౌనం పాటించింది.

తెలంగాణా ప్రాంతం భారతీయ దళిత జాతుల సమాఖ్య మొన్న సమావేశమై శ్రీ ఆలపాటి ఆకస్మిక మృతికి సంతాపం వెలిబుచ్చింది. వరంగల్ సమాఖ్య ప్రెసిడెంట్ శ్రీ మతి టి. ఎస్. వదాలక్ష్మి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ గౌరవ మేజిస్ట్రేట్ల సంఘం శ్రీ వేమ వ్రకాశ్‌రావుసాహెబ్ అధ్యక్షతన మొన్న సమావేశమై మంత్రి శ్రీ ఆలపాటి ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటించారు.

మాజీ మేయర్ ఎన్. ఎస్. గుప్త, సంఘ సంయుక్తకార్యదర్శి శ్రీ వెంకటాచలం, పత్రికలు ఆలపాటి మృతికి తమ సానుభూతి ప్రకటిస్తూ ప్రకటించారు.

గుంటూరు జిల్లా కోవరేటివ్ స్పిన్నింగ్ వర్క్సు, అమ్మం ఎలక్ట్రిక్ వర్కర్స్ యూనియన్, ఆర్. టి. సి. ఉద్యోగుల కార్మిక సంఘాలు, భద్రచెక్కల శ్రీ వెంకటేశ్వర దేవస్థాన కమిటీ, అనంతపురం మునిసిపాలిటీ సిబ్బంది సమావేశమై మంత్రి శ్రీ ఆలపాటి మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

జౌళి పరిశ్రమలో మేనేజింగ్ ఏజెన్సీ విధానం

కనీసం ఆంధ్రప్రదేశ్‌లోనైనా కొనసాగాలని శ్రీ మద్ది సుదర్శనం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 25—

ఆంధ్రప్రదేశ్‌లోని జౌళి పరిశ్రమలలోనైనా కనీసం మేనేజింగ్ ఏజెన్సీ విధానాన్ని ఉంచాలని రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలి సమాఖ్య అధ్యక్షులు శ్రీ మద్ది సుదర్శనం గట్టిగా విజ్ఞప్తి చేశారు.

సమాఖ్య వారి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ జౌళి మిల్లుల ప్రతినిధుల ప్రథమ సమావేశంలో శ్రీ సుదర్శనం ప్రసంగించారు. మేనేజింగ్ ఏజెంటుల ఆర్థిక సంపత్తిని నిర్వహణా నైపుణ్యాన్ని సమతూకంగా కలిగి భారతదేశంలో మేనేజింగ్ ఏజెన్సీ విధానం తలఎత్తిందన్నారు.

ఆర్థిక సహాయ సంస్థలు, రవాణా సంస్థలు పరిశ్రమలకు కొంత సహాయాన్ని అందజేస్తున్న విషయం శ్రీ సుదర్శనం అంగీకరించారు. అయినా పరిశ్రమలు కొన్ని చిక్కులను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఆర్థిక సహాయ సంస్థలు పెట్టుబడి పెరగాలని కోరి ఇస్తున్నా వడ్డీలు వాటిని స్వీకరించడానికి ముందుకురావడం లేదన్నారు. కొన్ని ఆర్థిక సహాయ సంస్థలు త్వరిత విచారణలు అమలుపరుస్తున్నాయన్నారు. 12 వేల కదుళ్ళు కలిగిన యూనిట్‌ను కూడా జీవితీమా సంస్థవారు తమ వాటా మూలధనానికి హామీ ఇవ్వడానికి మనగలిగా గుర్తించడానికి నిరాకరిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జౌళి పరిశ్రమ ప్రగతి అయన పరిశీలించారు. 34 జౌళి మిల్లులు 230 లక్షల కిలోగ్రాముల నూలుతో 330 లక్షల మీటర్ల వస్త్రాన్ని సంవత్సరానికి ఉత్పత్తి చేస్తున్నాయని అయన చెప్పారు.

అయిదు జనపనార మిల్లులు జనపనారతో తయారు చేసే వాటిని 34 వేల టన్నులు తయారుచేస్తున్నవన్నారు.

రాష్ట్రంలోగల ఒక్క రేయాన్ ఫ్యాక్టరీ సది లక్షల కిలో గ్రాముల దారాన్ని 60 లక్షల మీటర్ల వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్నదని భారతదేశంతో పోల్చినపుడు ఇది అంత సంతృప్తికరంగా లేదని. ఇటీవల పుంగరి ప్రోత్సాహజనకంగానే ఉన్నదనికూడా అయన చెప్పారు.

రాష్ట్రంలో జౌళి పరిశ్రమ ప్రారంభదశలో ఉన్నదని అనేక సమస్యలను ఎదుర్కొంటున్నదని శ్రీ సుదర్శనం చెప్పారు.

బ్యాంకు ఋణాలు లభ్యం కాకపోవడం ఒక సమస్య. అధిక విద్యుత్ సరోకవసరాన్ని పీటికోడు కార్మికుల సమస్య, బోనస్ అర్డినెన్స్ మంచిదైతే గిరిగా లభ్యం కాకపోవడం, వ్యాగనులకొరత ఇవి పరిశ్రమకు చిక్కులను కలగజేస్తున్నాయన్నారు.

పేరుమై మంత్రి శ్రీ ఆలపాటి మృతికి సంతాప ప్రకటిస్తూ తీర్మానాలుచేశారు.

కృష్ణాజిల్లా కోవరేటివ్ మార్కెటింగ్ సొసైటీ, మార్కాపురం మునిసిపాలిటీ, సమితి, తెనాలిలోని సాప్ ప్లాయీస్ యూనియన్‌లు మంత్రి శ్రీ ఆలపాటి మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశాయి.

ఖమ్మం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

వ్యవసాయాభివృద్ధికి 163 వేలు

ఖమ్మం, జూన్ 25— ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశం 19వ తేదీన శ్రీ జె. కొండలరావు అధ్యక్షతన జరిగింది. 1965 మార్చి ఏప్రిల్ మాసాలలో జిల్లాలో వివిధ ప్రణాళికాపథకాల క్రింద వివిధ శాఖలలో జరిగిన వ్యయాన్ని గురించి సమీక్ష జరిగింది. జిల్లాపరిషత్ స్థాయీసంఘ కమిటీ అధ్యక్షులు కలెక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ అధ్యక్షతన సమావేశమై 1965 మార్చి, ఏప్రియల్ మాసాలలో వివిధ పరిపాలనాశాఖలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి 1965-66 సంవత్సరాలకు వ్యవసాయ శాఖాధికారి మాదించిన పథకాలను రైతులకు సబ్సిడీ సంబంధించిన తీర్మానాలు ఆమోదించారు.

ఎరువుల స్కీములకు ఏడు లక్షల రూపాయలు, వ్యవసాయ పరికరాల సబ్సిడీ సంబంధించి 21 వేలు, క్రిమి సంహారక మందులకు కొనుగోలుకు 20 వేలు, కల్లూరు బ్లాకులు ట్రాక్టర్, ట్రైలర్లను నడపడానికి 16 వేలు, పైరుల రక్షణ ఎకరాల సంబంధించి ఏడు వేల రూపాయలు మంజూరు చేశారు. ఖమ్మం, వల్లభి నడకరం క్రింద 13 బ్లాకులలో 98 నూతనమ్ త్రవ్వించడానికి అర్హమని ఆమోదించారు.

రెండవ స్థాయీసంఘ కమిటీ సమావేశాన్ని 1964—65 సంవత్సరాలలో చిన్న నీటి పారుదల పథకాల అభివృద్ధిని సమీక్షించింది.

క్రీడాభిరామం

వింబుల్డన్ టెన్నిస్:

పురుషుల డబుల్స్‌లో ఇండియా జట్టు ఓటమి

సింగిల్స్ రెండవ రౌండ్‌లో లాల్ విజయం

లండన్, జూన్ 25 —

వింబుల్డన్ ఛాంపియన్ షిప్ పురుషుల డబుల్స్ మొదటి రౌండ్ పోటీలో విన్న ఇండియా జట్టు ప్రేమ్‌జిత్ లాల్, జైదీప్ ముఖర్జీలను ఆర్. కృష్ణన్, బాబ్‌హావేలు 6-4, 4-6, 6-1, 6-4 తేడాతో ఓడించారు.

కృష్ణన్, బాబ్‌హావేలు అట చాలా బాగుంది. దీనిలో ఇండియా పురుషులడబుల్స్ పైచేయి కలిగి వుండగలదన్న ఆశలు పటాపంచలైనవి.

రెండవ రౌండ్‌లో ప్రేమ్‌జిత్‌లాల్ విజయం

విన్న జరిగిన పురుషుల సింగిల్స్ రెండవ రౌండ్ పోటీలో ప్రేమ్‌జిత్‌లాల్ గెలిచాడు.

ప్రేమ్‌జిత్‌లాల్ 50 సంవత్సరాల అమెరికన్ న్యాయవాది గార్ మ్యుల్లాండ్‌ను 9-6, 6-4, 6-2 తేడాగా ఓడించాడు.

లాల్ ఆట చాలా ప్రతిభావంతంగా వున్నది. ఆతనితో పోటీ చేసిన అమెరికన్ 1946 నుంచి 1953వరకు వరుసగా తప్పకుండా డేవిస్ కప్ పోటీలో పాల్గొన్నారు.

స్వీడిష్ ఆటగాడు ఓటమి

స్వీడన్‌కు చెందిన లాండ్‌క్విస్టను ఆలెన్ పిమ్స్ 9-7, 6-7, 2-6 6-7 తేడాతో ఓడించాడు.

మూడవ రౌండ్‌లో ఆర్. కృష్ణన్ ఓటమి

పురుషుల సింగిల్స్ మూడవ రౌండులో అమెరికాకు చెందిన డెన్నిస్ రాల్‌స్టన్ భారతీయ అగ్రశ్రేణి ఆటగాడు ఆర్. కృష్ణన్‌ను 9-7 6-1 6-4 తేడాతో ఓడించాడు.

కొన్ని ఫలితాలు

పురుషుల సింగిల్స్ మూడవ రౌండ్ పరిణామాలు: జె. డి. న్యూకాంబ్ (ఆస్ట్రేలియా) రిచర్డ్ (అమెరికా)ను 6-4, 6-2 6-2 తేడాతోను జె. మెక్‌మానన్ (అమెరికా) ముల్లిగన్ (ఆస్ట్రేలియా) ను 6-4, 6-2, 6-2 తేడాతోను, విమర్సన్ (ఆస్ట్రేలియా) జె. ఆర్. హూవర్‌ను 6-3, 6-4, 6-4 తేడాతో ఓడించాడు.

హెచిట్ (ఆస్ట్రేలియా) ను 6-0, 8-6 8-6 తేడాతో ఓడించాడు.

మహిళల సింగిల్స్ (మొదటి రౌండ్) రిచర్డా (స్పెయిన్) మిస్ రిగ్బీ (బ్రిటన్) ను 6-2, 6-3 తేడాతో ఓడించాడు.

హైదరాబాద్ టెన్నిస్:

పురుషుల డబుల్స్ పోటీలో శివశంకర్ మిశ్రా గెలుపు

హైదరాబాద్, జూన్ 25— పరిశోధకుడైన ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ డబుల్స్ ఫైనల్స్ పోటీలో శివశంకర్ మిశ్రా, శంబునాథ మిశ్రాలు గెలిచారు.

వారు వల్లాడ్, నరసింహారావులను 6-1 6-3 తేడాతో ఓడించారు. ఈ పోటీలో శివశంకర్ మిశ్రా మూడు బహుమతులు పొందాడు.

వెటరన్ డబుల్స్ బహుమతిని రామారావు, చక్రవర్తి పొందారు. వీరు ఎతిరాజులు, రాజాలను 6-1, 6-4 తేడాతో ఓడించారు.

కేరళ రాష్ట్ర విద్యా సంస్థలవారు ప్రస్తుత విద్యా సంవత్సరంనుంచి ఉపాధ్యాయ శిక్షణ సంస్థల నిర్వహణను పర్యవేక్షణ జరపడానికి ఏర్పాటుచేయబడిన తిరువేంద్రం వార్త.

డూడో పార్థసారథిపై డూబే జయం

విశాఖపట్నం టెన్నిస్ ఫలితాలు

విశాఖపట్నం, జూన్ 25— అగ్నేయ రైల్వే కోర్టులో జరుగుతున్న నాకౌట్ టెన్నిస్ పోటీలో డాక్టర్ పార్థసారథిని విజయనగరానికి చెందిన డూబే ఓడించాడు.

ఫలితాలు: పురుషుల సింగిల్స్ రాబర్ కర్టమ్, గోపీనాథ్‌ను 6-0 6-1 తేడాతో డూబే, డాక్టర్ పార్థసారథిని 1-6, 7-5 6-4 తేడాతోను రాబర్టు కర్టమ్, [illegible] కృష్ణను 6-4 5-7 6-2 తేడాతోను ఓడించారు.

హైదరాబాద్ ఫుట్‌బాల్:

సెంట్రల్ పోలీసు లైన్స్ జట్టు ఓటమి

హైదరాబాద్, జూన్ 25— ఇక్కడ జరుగుతున్న రహీం ఫుట్‌బాల్ టోర్నమెంటులో రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ రిక్రియేషన్ క్లబ్ జట్టు సెంట్రల్ పోలీసు లైన్ జట్టును ఒకేఒక గోల్ తేడాతో ఓడించింది.

నాకౌట్ పోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ జట్టును 2-0 తేడాతో ఓడించింది.

రోడ్డు ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్‌కు సెంట్రల్ పోలీసులైన్స్ జట్టుకు మధ్య జరిగిన పోటీలో పోలీసు లైన్స్ ఒక్క గోలు కూడా చేయలేదు.

మచ్చవరం మార్కెటింగ్ సొసైటీ

నూతన పాలకవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, జూన్ 25— మచ్చవరం మార్కెటింగ్ సొసైటీ ఎన్నికలు మొన్న కోలికపాడు సమితి అధ్యక్షులు శ్రీ గోరంట్ల రామయ్య అధ్యక్షతన ఈ క్రిందివారితో ఏకగ్రీవంగా జరిగాయి: శ్రీ కామేపల్లి చిందయ్య అధ్యక్షులు, శ్రీ రావుల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు శ్రీ పూపాళ్ళ హనుమయ్య, శ్రీ డి. సుబ్బారావు, శ్రీ వడ్లాపల్లి కోటేశ్వర్లు, శ్రీ రత్నారెడ్డి, శ్రీ దండయ్య సభ్యులు.

శ్రీ వర్చువ భద్రయ్యను ధర్మవర్తులు సెంట్రల్ బ్యాంకు ప్రతినిధిగాను, శ్రీ పూనాటి కొండయ్యను జిల్లా మార్కెటింగ్ సొసైటీ ప్రతినిధిగాను ఎన్నుకొన్నారు.

శ్రీ గిరిజా ఇంగ్లీష్ కాపి

3 వ తరగతి రు. 0-15
4 వ తరగతి రు. 0-15
ఇందులో క్రొత్తదనమేమో చూడండి!
ప్రతులకు:
శ్రీ గిరిజా వాణీ పబ్లిషర్సు,
మెయిన్‌రోడ్, విజయవాడ-1.

మళ్ళీగావింపబడిన కొత్త సన్‌లైట్ వల్ల ప్రతిమాటూ మీ బట్టలు అతికాంతిగా ఉతుకబడును

ఒక మాటు, వృద్ధిగావింపబడిన కొత్త సన్‌లైట్ వాడి చూశారంటే మీరు మళ్ళీ దేనినగా...అది అతికాంతిగా ఉతుకుతుంది. నిజంగా ఉతుకుతుకునకూ మీ బట్టలు అతి కాంతిగా వుంటాయి. కొద్దిగా రుద్దితే చాలు అతి శుభ్రంగా ఉతికే మర్దం కొలదీ సుదగవస్తుంది. మీ బట్టలను అతి కాంతిగా ఉతుకుతుంది! వృద్ధి గావింపబడిన కొత్త సన్‌లైట్‌తో మీ బట్టలన్నిటినీ ఉతకండి.

మీరు రోజూ ఉపయోగించే బట్టలను వృద్ధి గావింప బడిన కొత్త సన్‌లైట్‌తో ఉతకండి

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.